నవతెలంగాణ 1
నవతరం తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com

తహసీల్దార్ ఎంపీడీవో కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..



నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ, రైతు భరోసాలో లబ్దిదారుల ఎంపిక, రైతు భరోసాలో వ్యవసాయేతర భూముల గుర్తింపును, పైలెట్ ప్రాజెక్టుగా షాపురం గ్రామంలో రైతుల వివరాలను దగ్గర ఉండి పరిశీలించి నమోదు చేయించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ఎంట్రీలు చేసి పెండింగ్ లేకుండా చూడాలని, ప్రభుత్వ ఆదేశానుసారం 25వ తేదీలోపు అన్ని వివరాలు అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, తహసీల్దార్ రాజుకుమార్, ఎంపీడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమల సంక్షేమానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్సంపేట

గొల్ల కురుమల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కిందటి ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, రెండో విడుతలో డీడీలు ఇచ్చిన లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేయకుండా మోసగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారిగా గొర్రెలను పంపిణీ చేసే యోచనలో ఉందన్నారు. సమస్యలను పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, పోతారబోయిన చంద్రమౌళి, జక్క వెంకటేశ్వర్లు, కుక్కల అశోక్, కుండె రాజ్‌కుమార్, బొల్లబోయిన రామచందర్, స్వామి, ఉడుగుల రమేష్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లింగంపల్లిని నూతన జీపీగా ఏర్పాటు చేయాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు పరిధిలోని లింగంపల్లిని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి ని మర్యాద పూర్వకంగా కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నూతన గ్రామపంచాయతీ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో అరిగెల రామకృష్ణ, మాసాని రవీందర్, సిర్ర మహేందర్, మాసాని సుధాకర్, ఇమ్మడి అశోక్ (జాన్సన్), ఓసిపాక ప్రభాకర్, మాసాని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నోహెల్మెట్ నోపెట్రోల్ నిబంధనలు పాటించాలి

- అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు- 2025 పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీసీపీ రవీందర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , డీసీఎస్‌ఓ కిష్టయ్య లతో పాటు పెట్రోల్ బంక్ యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నోహెల్మెట్, నో పెట్రోల్ అనే నిబంధనలు పెట్రోల్ బంక్ యజమానులు పాటించాలన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు ట్రాఫిక్ నిబంధనల బోర్డులను ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఆర్టీఏ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను అరికట్టాల్సిందిగా ప్రజలకు అవేర్‌నెస్ కల్పించాలని ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. రోడ్డు రవాణా సంస్థ వారు ప్రజలకు అవేర్‌నెస్ కల్పించాలని, వారు ప్రతి వాహన చోధకులకు హెల్మెట్ తప్పనిసరి, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని రోడ్డు దాటడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, అతివేగం ప్రమాదకరం , నిర్లక్ష్యం ఓవర్‌టేక్ చేయరాదు అనే స్లోగన్స్‌ను అడుగడుగునా ఏర్పాటు చేసేలా, రోడ్డు మూల మలుపులకు జాగ్రత్తగా వెళ్లవలసిందిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్టీఏ అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు డ్రైవింగ్ పైన అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్‌బాబు, పెట్రోల్‌బంక్ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

- డీఆర్‌డీఏ జిల్లా అధికారి కౌసల్యాదేవి



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళా ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న లక్ష్యాలను నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని, వివోఏలు విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని డీఆర్‌డీఏ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో వర్ధన్నపేట బ్లాక్ పరిధిలోని పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల వీవోఏలకు మహిళా శక్తి, సెర్ప్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి డీఆర్‌డీఏ కౌసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ ఐక్య సంఘాలు అందించే సేవల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించారని, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములుగా చేయుటకు వీవోఏలు కృషి చేయాలని సూచించారు. మహిళా ఆర్థిక, సామాజిక అభివృద్ధికి గ్రామ ఐక్య సంఘాల సహాయకులే పునాది అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి నప్పుడే వ్యవస్థలోని సంస్థలు బలోపేతమవుతాయన్నారు. ఈనెల 25న జిల్లాలోని అన్ని గ్రామాల్లో జరిగే జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం కోసం వీవోఏలు కృషి చేయాలని వీవోఏలు, సెర్ప్ సిబ్బందిని ఆదేశించారు. ఈసమావేశంలో డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌లు మునిగాల దయాకర్, అనిత, సరిత, స్త్రీ నిధి, ఆర్‌ఎం సైదిరెడ్డి, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి మండలాల ఏపీఎంలు వేణు, సుధాకర్, కృష్ణమూర్తి, కిరణ్, అశోక్, గీత, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, యాదగిరి, పావని, రమా, రవీందర్, స్వామి, అనిల్ శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు, వీవోఏలు, సీఆర్‌పీలు మండల సమైక్య అకౌంటెంట్ రేవతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆవృద్ధురాలుకు వందేండ్లు..

- అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-నర్సంపేట

చల్ల సోమమ్మ అనే ఆవృద్ధురాలుకు వందేండ్ల పుట్టిన రోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం పట్టణంలో ఖానాపురం మండల కేంద్రానికి చెందిన సోమమ్మ తన కొడుకులు, కూతుర్లు, కోడళ్లు, మనవళ్లు, మనువరాళ్లు, ఆడబిడ్డలు, అల్లుళ్ల మొత్తంగా 60 మంది కుటుంబ సభ్యులు అరుదైన ఈపుట్టిన రోజు వేడుకల్లో పాలు పంచుకొని సంబురాలను పంచు కున్నారు. సంపూర్ణ ఆరోగ్య వంతు రాలుగా సోమమ్మ వందేండ్ల పుట్టిన రోజు వేడుకలను పలువురిని కనువిందు చేశాయి.

పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం..



- రూ.ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం..
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..

నవతెలంగాణ-చెన్నారావుపేట

పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని జల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారని మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామన్నారు. మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు రూ.ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. ఈనాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు చేసుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గురుమూర్తికి యావజ్జీవ శిక్ష విధించాలి



- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

రంగారెడ్డి జిల్లా మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యను అత్యంత కిరాతకంగా హత్య చేసిన గురుమూర్తికి యావజ్జీవ కారాగారా శిక్ష విధించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. గురువారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుమూర్తిని శిక్షించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ అనుమానంతో భార్యను చంపి శరీర భాగాలను కుక్కర్‌లో ఉడికించి చెరువులో పడవేసిన గురుమూర్తిని కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వైపు మహిళ సాధికారత జపం చేస్తుంటే, మరోవైపు మహిళలపై తీవ్రమైన హింస పెరుగుతుందన్నారు. మహిళలు లేని సమాజం ఊహించలేనిదన్నారు. ఐద్వా జిల్లా కోశాధికారి రంగరాజు విజయ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో నల్ల రేణుక, భవాని, జరినా, రాధా, సంగీత, మంజులలు పాల్గొన్నారు

క్రీడలతో మానసిక ఉల్లాసం: ఏసీపీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

క్రీడల వల్ల విద్యార్థులలో మానసిక ఉల్లాసం చేకూరుతుందని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. దేశాయిపేట లోని ఓయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో గురువారం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఏసీపీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులకు కలిగే భౌతిక ప్రయోజనాలు, సంతోషకరమైన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడంలో కీలక పాత్ర వహిస్తాయన్నారు. ఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ సాంప్రదాయ ఆటలు కూడా ఆధునిక ప్రపంచ గుర్తింపు గల పోటీ ఆటలలో ప్రావీణ్యం సంపాదిస్తే పేరు, ప్రతిష్టలతో పాటు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, ట్రస్మా నాయకులు బిల్లా రవి, జ్ఞానేశ్వర్‌సింగ్ ప్రధానోపాధ్యాయులు షణ్ముఖచారి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన సీఐ శ్రీనివాస్



నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నెక్కొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీనివాస్ గురువారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝాను కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి, నిజాయితీతో ప్రజలకు సత్వర సేవలందించాలని పోలీస్ కమిషనర్ సూచించినట్లు సీఐ చెప్పారు.

బావిలో పడి వృద్ధుడి మృతి..



నవతెలంగాణ-నల్లబెల్లి

భార్య మరణంతో అనారోగ్యం పాలై మతిస్థిమితం కోల్పోయి బావిలో పడి వృద్ధుడు మృతిచెందినసంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. రంగాపురం గ్రామానికి చెందిన కాలువ మల్లారెడ్డి (80) భార్య అయిదు నెలల క్రితం మృతి చెందడంతో మనస్థాపానికి గురై అనారోగ్యం కారణంతో మతిస్థిమితం కోల్పోయి ఊరిలో తిరుగుతూ ఉండేవాడని గురువారం ఉదయం ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల వెతకగా కొద్ది దూరంలో ఉన్న అదే గ్రామానికి చెందిన విజయవర్ధన్ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందగా చుట్టుపక్కల వారు చూసి కుటుంబ సభ్యులకు తెలుపగా కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.గోవర్ధన్ తెలిపారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

- గ్రామసభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాల అమలులో భాగంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్, చౌటపల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని మాట్లాడారు. ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈక్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్దిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. నేటి నుంచి నుంచి ఈనెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్దిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న కాని పథకాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మఇండ్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగిన తన టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ కౌసల్యాదేవి, మండల స్పెషల్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఎంపీడీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ టి.వెంకటస్వామి, మామునూరు ఏసీపీ తిరుపతి, చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు విక్రమ్, అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు రతన్ రావు, సునీల్‌రావు, ఎండీ.సర్వర్, లచ్చు నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, పర్వతగిరి మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సావిత్రి, మండల, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ





నవతెలంగాణ-పర్వతగిరి

పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండల పరిధిలోని చౌటపల్లి, మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన లబ్దిదారులకు గురువారం ప్రజాపాలన గ్రామసభలో మంజూరైన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) 60 చెక్కులు సుమారు రూ.18లక్షల 14వేల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, వివిధ గ్రామ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు రతన్‌రావు, సునీల్‌రావు, కుమార్ రావు, లచ్చునాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసని సువార్త, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సావిత్రి, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- నాణ్యమైన విద్యనందించాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉపాధ్యాయులకు సూచించారు. మండలం లోని మూడెత్తులతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను, తరగతి గదిని పరిశీలించి పాఠశాలకు కావాల్సిన వసతులను కల్పిస్తానన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పిల్లలతో సరదాగా మాట్లాడి వారిని ఆనందింప చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, మూడెత్తుల తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి..?





- గ్రామసభల్లో అధికారులను నిలదీసిన లబ్ధిదారులు
- అర్హులైన లబ్ధిదారుల పేర్లు ప్రకటించాలి

నవతెలంగాణ-సంగెం

ప్రజాపాలన గ్రామసభలు గురువారం మండలంలోని తీగరాజుపల్లి, కుంటపల్లి, ఎల్గూర్ రంగంపేట, నల్లబెల్లి, నార్లవాయి, గుంటూరుపల్లి గ్రామాలలో అధికారులు నిర్వహించారు. కాని అధికార పార్టీకి చెందిన నాయకులే ఏదో విషయం మీద ప్రశ్నలు సంధిస్తూ గ్రామ సభలలో గలాటా చేసి, రసాభాసగా మార్చారు. ప్రజలు సైతం వచ్చిన అధికారులను నిలదీయడం వారి సందేహాలను అడగడం కనిపించింది. అర్హులైన లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయాలని ప్రజలు పలు గ్రామసభల్లో డిమాండ్ చేశారు. పేర్లు చదివి వినిపించడమే కాదు ఎవరెవరికి వచ్చినాయో చెప్పండని అడిగారు. కాని అధికారులు సరియైన సమాధానం ఇవ్వకుండా పేర్లు రానివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దీంతో ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోమనడం ఏమిటని సందేహం వ్యక్తం చేశారు.

- ఎల్గూర్‌రంగంపేటలో..

మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ కుమార్ మాట్లాడుతున్న సందర్భంలో గ్రామస్తుడు బొమ్మల శంకర్ కల్పించుకొని మళ్లీ దరఖాస్తులు అంటున్నారు. ప్రజాపాలన సమయంలో మేము దరఖాస్తు చేసుకున్నాం కదా అవన్నీ ఎక్కడ ఉన్నాయి. మళ్లీ దరఖాస్తు చేసుకోమనడం విడ్డూరంగా ఉంది. కాలయాపన చేయకుండా అర్హులకు వెంటనే మంజూరు పత్రాలు ఇచ్చి లబ్దిదారులుగా గుర్తించాలని సూచించారు.

- తీగరాజుపల్లిలో..

గ్రామానికి చెందిన సుమన్ అనే అధికార పార్టీ నాయకుడు తహసీల్దార్ నుండి మైకు తీసుకున్నాక ఇక్కడ ప్రతిపక్ష నాయకులు ఎందుకు వచ్చారు. మీరు ఎందుకు అడుగుతారు..? గత పది సంవత్సరాలు ఏం చేశారని అడిగే సందర్భంలో అధికారపక్ష, ప్రతిపక్ష రాజకీయ నాయకుల మధ్య మాటమాట పెరిగి గొడవకు దారి తీసే క్రమంలో ఎస్సై నరేష్ కల్పించుకొని ఇరుపక్షాలను శాంతింప చేశారు.

- కుంటపల్లిలో..

అధికార పార్టీకి చెందిన రాజయ్య అనే రైతు వ్యవసాయ శాఖ అధికారులను నిలదీస్తూ నాకు రుణమాఫీ కాలేదు. నా వ్యవసాయ భూమిని ఇంటి భూమిగా ఎలా గుర్తిస్తారని నిలదీసే క్రమంలో కొంత అలజడి వాతావరణం నెలకొని అధికారులకు అక్కడున్న రైతులకి గొడవ వాతావరణం నెలకొంది. ఈక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణాధికారి పట్ల దురుసు ప్రవర్తనతో తను అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వెళ్లగా ఆమెను నివారించి రాజయ్య చేత క్షమాపణ చెప్పించడం కొసమెరుపు. ఈకార్యక్రమాలలో డీఆర్వో విజయలక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ కుమార్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, ఎస్సై నరేష్, ఏవో యాకయ్య, కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, నరహరి, జనగాం రమేష్, నాగరాజు, అంజన్‌రావు, పాషా, జున్న రమేష్, జగన్నాథచారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సమన్వయ కమిటీలు సభ్యులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో నిలిచిన ఉద్యమ నేత ప్రభాకర్

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

బహుజన ఉద్యమకారుడు, జన హృదయనేత చెప్పియాల ప్రభాకర్ జనం గుండెల్లో నిలిచారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మండలంలోని ధర్మారంలో గుండె పోటుతో ఇటీవల మృతిచెందిన బీఎస్పీ కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు చెప్పియాలా ప్రభాకర్ సంస్మరణ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ సామాజికంగా అణగారిన ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్పనాయకుడు ప్రభాకర్ అని కొనియాడారు. ఆయన లేనిలోటు ప్రజా ఉద్యమాలకు తీరనిది అని అన్నారు. పేదప్రజల బాధల కోసం నిరంతరం తపించిన నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జెడ్పీ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ వంగరవీందర్, కవ్వా లక్ష్మారెడ్డి, దేగల సారయ్య, రేణికుంట్ల బిక్షపతి, ఆవునూరు సమ్మయ్య, ఏరుకొండ నరసింహస్వామి, కొలుగూరి రాజు, ఉప్పుల కుమారస్వామి, ముక్కెర రాజు, కండే సుధాకర్, మాడుగుల కొమరయ్య, మంగ రామచంద్రం, గూడ రాజకుమార్, మేకల వీరన్న, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి పాత్రికేయుల సన్మానం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్‌కుమార్‌ను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బాణాల ధనరెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ జర్నలిస్టులు, పోలీసులు కలిసి ప్రజలకు మంచి చేసేందుకు ప్రయత్నిద్దామని అన్నారు. ఒకరికి ఒకరు సహకారం చేసుకుంటూ ప్రజల సమస్యలపై స్పందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పత్రిక విలేకరులు ఉన్నారు.

విలియంకేరిలో క్రీడలు ప్రారంభం



నవతెలంగాణ-నక్కలగుట్ట

ఈ రోజు హన్మకొండ లోని విలియం కేరి బాప్టిస్ట్ హైస్కూల్ 76వ రిపబ్లిక్‌డే ను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఇంచార్జ్ కే.విద్యాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలవల్ల మెరుగైన ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని విద్యతోపాటు క్రీడలు కూడా విద్యార్థి దశలో ముఖ్య భాగమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కే.దేవయ్య, ఫిజికల్ డైరెక్టర్ పోతుల ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం హెప్సిబారాణి, జాన్సి లక్ష్మి, ఎం.రాధిక, జయంతి, సునీల్, శ్రీనివాస్, స్వర్ణలత, సుశీల, భాగ్యలక్ష్మి, జాన్సిరాణి, అరుంధతి, మాధవి, ఎ.రాధిక, ఉజ్మ తదితరులు పాల్గొన్నారు.

తనిష్క్‌లో వజ్రాభరణాల పండుగ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అత్యంత నాణ్యమైన బంగారు వజ్రాభరణాల అమ్మకందారు టాటా ఉత్పత్తి అయిన తనిష్క్ వరంగల్ నందు వజ్రాభరణాల పండుగ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేసారు. ప్రపంచంలోనే మేలిమి వజ్రాలను సేకరించి మేటి నిపుణులతో అత్యంత ఆధునిక సునిశిత హస్తకళ నైపుణ్యంతో తయారుచేసిన వజ్రాభరణాల ప్రదర్శన, అమ్మకం ప్రారంభం అయిందని తనిష్క్ బాధ్యులు తెలియచేసారు. మీ బంగారు నగల నాణ్యతను ఉచితంగా అత్యాధునిక కారట్ మీటర్ ద్వారా అతి వేగంగా సురక్షితంగా నిర్ధారణ చేసుకునే వెసులుబాటు కలిగిస్తున్నామని తెలిపారు.

మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నక్కలగుట్ట

మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హనుమకొండ రాంనగర్ లో మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ, ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరుకాపుసంఘం అధ్యక్షులు కటకం పెంటయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కనుకుంట్లరవికుమార్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పేరుకారి శ్రీధర్, కోశాధికారి పూజారి, సత్యనారాయణ,మంద రాకేష్, మేడిది మధుసూదన్, పల్లంపద్మ, రవి, సతీష్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

నవతెలంగాణ-నడికుడ

అందరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జీవనం సాగించాలని సీఐ క్రాంతికుమార్ అన్నారు. రోడ్డు భద్రతావారోత్సవా ల్లో భాగంగా గురువారం నడికుడ జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమం లో సీఐ మాట్లాడుతూ అందరూ తప్పకుండా రోడ్డుభద్రత నియమాల ను పా టించాలని, వాహనాలు అతివేగంగా నడపవదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హనుమంతరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సుస్థిర సాంకేతికత, నిర్వహణ పరిశ్రమలకు మూలస్తంభాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

సుస్థిర సాంకేతికత, నిర్వహణ పరిశ్రమలకు రెండు మూలస్తంభాలని జెఎన్‌టియు హైదరాబాద్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎఆర్.ఆర్యశ్రీ అన్నారు. గురువారం వరంగల్ కిట్స్ కళాశాలలో డిపార్ట్‌మెం ట్ ఆఫ్ మేనేజ్‌మెంట్-ఎంబిఎ విభాగం వారు 'మేనేజ్‌మెంట్ 4.ఓ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ అండ్ కేస్ స్టడీస్' అనే అంశంపై విద్యార్థులకు సాంకేతిక మేనేజ్‌మెంట్,నైపుణ్యాభివృద్ధి సామర్థ్యాల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఎఆర్ ఆర్యశ్రీ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ 4.ఓ టెక్నాలజీలు కార్యకలాపాలు, వ్యాపార ప్రక్రియలపై అవగాహన కల్పిస్తాయన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రైనర్ విజిటింగ్ ప్రొఫెసర్ రమేష్ వేముగంటి మాట్లాడుతూ వ్యాపార ధోరణి, పారిశ్రామిక విప్లవ దశలు, వ్యాపార చిహ్నాలను, భవిష్యత్తు నైపుణ్యాలను గుర్తించడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి, డాక్టర్ పి.సురేందర్, పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరా చారి, డాక్టర్ జి.రత్నాకర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డాక్టర్ ఎస్.సారిక, కె.శశాంక్, డాక్టర్ కె.జైపాల్, టి.త్రివేణి, ఎంబీఏ, ఎంటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నాం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నాం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది ఏమి లేక కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ అశోక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నాం. నాలుగు నెలలు ఆలస్యమైనా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. అర్హులైన లబ్దిదా రులను ఎంపిక చేసే గ్రామ సభలను బీఆర్ఎస్ శ్రేణులు గందరగోళంగా మార్చుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. పదేళ్లలో చేసింది లేదు, మేము చేస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారన్నారు. అర్హులను ఎంపిక చేసేందుకే గ్రామ సభలు, కాంగ్రెస్ శ్రేణులకే పథకాలు అని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. అసలు లబ్దిదారుల జాబితా ఎంపిక సిద్ధం కాలేదన్నారు.

ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, టిపిసిసి కార్యదర్శి ఈవీ.శ్రీనివాసరావు, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పోరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మానస రాంప్రసాద్, విజయలక్ష్మి సురేందర్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, తాడిశెట్టి విద్యాసాగర్, మహమ్మద్ అబుబాకర్, వీరగంటి రవీందర్, అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బంక సరళ, డాక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యేకు దివ్యాంగుడి వినతి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

48 డివిజన్ దర్గాలో గురువారం నిర్వహించిన వార్డు సభలో మరుగుజ్జు దివ్యాంగుడు ఎస్‌కే.హైదర్ ఎమ్మెల్యే నాయిని రవీందర్‌రెడ్డికి స్థానిక కార్పొరేటర్ సర్ తాజ్ బేగం సమక్షంలో వినతి పత్రం సమర్పించారు. పుట్టుకతో మరుగుజ్జునైన తాను బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నానని ప్రస్తుతం 50ఏళ్లు అని ఆరోగ్యం సహకరించడం లేదని తనకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్, దివ్యాంగుల ఉపాధి సంక్షేమం పునరావాస పథకం ద్వారా ఏదైనా జీవనోపాధి కల్పించాలని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి దివ్యాంగుల ఉపాధి సంక్షేమం పునరావాస పథకం ద్వారా హైదర్‌కు లబ్ధి చేకూర్చుతానని హామీ ఇచ్చారు.

సీపీని కలిసిన నెక్కొండ సీఐ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నెక్కొండ సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీనివాస్ గురువారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని సీపీ సూచించారు.

బ్యాంకుల భద్రతపై అధికారులు దృష్టిసారించాలి : సీపీ అంబర్ కిశోర్‌ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వినియోగదారుల సొమ్ము కాపాడేందుకు బ్యాంక్ అధికారులు బ్యాంకు భద్రతపై ప్రత్యేక దృష్టిపెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. వినియోగదారుల సొమ్మును భద్రపరుస్తున్న సంబంధిత బ్యాంక్ అధికారులు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రై సిటి పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకుల చెందిన బ్యాంకర్ల గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా వినియోగదారుల సోమ్ము భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను బ్యాంకర్లు వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన కొన్ని సంఘటనను ఉదారణగా ప్రస్తావిస్తూ బ్యాంకర్ల తప్పిదాలపై పోలీస్ కమిషనర్ వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు పలుసూచనలు చేస్తూ బ్యాంకర్లు తప్పనిసరిగా బ్యాంకులతో పాటు ఏటిఎంల భద్రత కోసం సెక్యూరీటీ గార్డులను ఏర్పాటు చేయడంతోపాటువారు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత బ్యాంక్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనీఖీ చేయాల్సి వుంటుందని ముఖ్యంగా సిసికెమెరాల పనీతీరుకు ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, వీలైనంత వరకు బ్యాంక్ లోపల, బయట వైపు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు.

ముఖ్యంగా చోరీ యత్నించే అవకశాలు వున్న ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని. సిసి కెమెరాల దృష్యాలను క్లౌడ్ స్టోరేజీ లేదా ప్రత్యామ్నయ స్టోరేజ్ సిస్టంలో భద్రపర్చాలని సూచించారు. బ్యాంక్‌లో అనుమానస్పదంగా సం చరించే వ్యక్తుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహ రించాలని పో లీస్ కమిషనర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపి షేక్ సలీమా, ఏసిపిలు జితేందర్, తిరుమల్, దేవేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ కలెక్టరేట్ లో ఓవ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ లో వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన బైరి రాజేందర్ (55) కుటుంబ కలహాలతో కలత చెంది ఆత్మహత్య యత్నం చేశారు. అతనికి భార్య, వివాహితులైన కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అధికారులకు ఫిర్యాదు చేద్దామని వచ్చి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేశారు. కలెక్టరేట్ గార్డెన్ సిబ్బంది ఆయనను కాపాడి ఆయనకు ధైర్యం చెప్పి పంపించారు.

జీవితాన్ని తీర్చిదిద్దడంలో పుస్తకాల ప్రాముఖ్యత కీలకం

- పుస్తకాలతో అపారమైన మేధోశక్తి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్
- 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శన ప్రారంభం





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమాజ మార్పులో, జీవితాన్ని తీర్చిదిద్దడంలో పుస్తకం ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుందని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా పుస్తకపఠనంతో వచ్చే జ్ఞానం శాశ్వతం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో గురువారం అశోక కాంప్లెక్స్ ఎదురుగాఉన్న లేపాక్షి భవనం ముందు ఏర్పాటు చేసిన 'నవతెలంగాణ' పుస్తక ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకపఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమవుతుందన్నారు. పుస్తకాలు విజ్ఞాననేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదన్నారు. తల్లిదండ్రులు తమపిల్లలను, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని, పుస్తకపఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యం తమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు.

టెక్నాలజీ యుగంలో సెల్‌ఫోన్ ద్వారా యువత చెడు దారిలో పడుతున్నారని ప్రతీఒక్కరు కూడా పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. దేశానికి ఉపయోగపడే విధంగా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేకరకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని తెలిపారు. 'నవతెలంగాణ' బుక్‌హౌస్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పుస్తక ప్రదర్శనలో అన్నిరకాల బుక్స్ లభించును పిల్లల సెట్‌పై ప్రత్యేక తగ్గింపు 10శాతం ధరలతో పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 'నవతెలంగాణ' ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, నవతెలంగాణ రిపోర్టర్ మండ రాజేష్ గౌడ్, లెక్చరర్ శ్రీనివాస్,నారాయణ, మెడికల్‌శ్రీనివాస్, నరసయ్య అఖిల్, శివ, బొచ్చురవి, శ్రవణ్, వినుతూ, కవులు కళాకా రులు, రచయితలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుపై అపోహలు వద్దు : ఎమ్మెల్యే నాయిని











నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సంక్షేమ పథకాల పట్ల ప్రజలు అపోహలు విడనాడాలని అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం 48వ డివిజన్ దర్గా పంచాయతి ఆఫీసు దగ్గర, 62వ డివిజన్ సోమిడిలో జరిగిన వార్డుసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల కోసం లబ్ది దారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు, గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కుల గణన, ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. ఇంతేకాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వాటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాల్లో కార్పొరేటర్‌లు సర్తాజ్ బేగం, జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్‌లు అబుబాకర్, సుంచు అశోక్, సీనియర్ నాయకులు షేక్ అమర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, మట్టెడ కుమార్, అధికారులు కాజీపేట మండల తాసిల్దార్ భావు సింగ్, కాజీపేట జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్, మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షుడు పలడుగుల ఆంజనేయులు, ఎంపీ.రాజు, బాబురావు, ర్లంగు సుదీర్, నాగపురి రాంకీగౌడ్, ప్రేమచందర్, ప్రకాష్ రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కడియం

ధర్మసాగర్ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని క్యాతంపల్లి గ్రామంలో ప్రజా పాలనలో ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడారు. లిస్టులో పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దని,దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.అర్హులైన లబ్దిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని చెప్పారు. సీఎం ఈ నెల 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద రైతుకు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం మండలంలోని నారాయణగిరి గ్రామస్తుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న ఫీడర్ ఛానల్ కాలువ ను స్వయంగా నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. వెంటనే ఇరిగేష్ అధికారులతో మాట్లాడి కాలువ పనులకు ఎస్టిమేషన్ వేసి పనులు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనవసర మైన రాజకీయాలను పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హనంకొండ డిఆర్డిఏ స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : అర్హులందరికి ఈ నెల 26న అమలు చేసే నాలుగు సంక్షేమ పథకాలు అందేలా చేస్తామని తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు. లబ్దిదారుల ఎంపిక కోసం మండలంలోని కాట్రపల్లి, ప్రగతి సింగారం, గంగిరేణి గూడెం, నూర్జహాన్‌పల్లి, సూరంపేట గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించగా కాట్రపల్లి గ్రామంలోని నిర్వహించిన గ్రామసభలో తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడారు. నూతనంగా వివాహం చేసుకున్న వారు నూతన రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునే వారు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులలో తమ పేరును తొలగింప చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్‌కార్డులో భార్యభర్తలు పేర్లు ఉండి పిల్లల పేర్లు నమోదు వారు కూడా దరఖాస్తుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామసభలు

నడికూడ : మండల కేంద్రంతో పాటు కౌకొండ, నార్లాపూర్, పులిగిల్ల గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆందోళన చోటు చేసుకుంది. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా లబ్దిదారుల ఎంపికలో అనర్హులకు అవకాశం కల్పించారంటూ కొంతమంది అధికారులతో వాగ్వాదానికి దిగారు. అర్హులైన పేదలు ఉన్నప్పటికీ వారిని విస్మరించి అనర్హులకు అవకాశం కల్పించడం ఎంతవరకు సబబంటూ అధికారులను నిలదీశారు. పరకాల సీఐ జోక్యం చేసుకొని ఆందోళన సష్టిస్తున్న వారిని శాంతింపజేసి అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలుపాలని సూచించారు. అలాగే కౌకొండ గ్రామంలో జరిగిన గ్రామసభలో లిస్టులో వచ్చిన పేర్లను గ్రామసభలో తెలపడంతో రానివారు దరఖాస్తు పెట్టుకున్న మా పేర్లు ఎందుకు రాలేదని ఆందోళన చేశారు. పేర్లు రానివారు ఎవరున్నా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇలా ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకోవాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శంకర్రావు మాట్లాడుతూ గృహలక్ష్మి లబ్దిదారులకు న్యాయం చేయాలని అధికారులను కోరగా లబ్దిదారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని అధికారులు తెలిపారు. అలాగే నార్లపూర్, పులిగిల్ల గ్రామాలలో అర్హులైన వారికి కూడా లిస్టులో పేర్లు రాలేదని ఆందోళన చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్, తహసిల్దార్ నాగరాజ్, డిటి సత్యనారాయణ, ఎంపీ ఓ చేతన్ కుమార్, ఎంఈఓ హనుమంతరావు, ఆర్ ఐ శంకర్, టి ఏ స్వప్న, ఏఈఓ చికిత, కార్యదర్శి శ్రావ్య సందీప్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి, నీరటి రాములు, కారు ఓవర్లు శంకర్, జగన్నాథం, పలు గ్రామాల ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామ సభలో ఎలాంటి గొడవలు కాకుండా పరకాల పోలీసులు సిఐ క్రాంతి కుమార్, దామెర ఎస్సై కొంక అశోక్ ప్రత్యేక చొరవ తీసుకునీ ప్రజలను శాంతింప చేశారు.

గోపాల్‌పూర్‌లో గ్రామసభ రసాభాస

ఎల్కతుర్తి : మండలంలోని గోపాల్‌పూర్‌లో నిర్వహించిన గ్రామసభ రసాభసగా జరిగింది. ఈనెల 26న రైతుభరోసా, ఆహారభద్రత కార్డులు ఇస్తామని, రాని వారికోసం దరఖాస్తు తీసుకున్న సందర్భంగా ఇల్లులు ఉన్న వారికే మళ్లీ ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని ఆందోళన చేశారు. అదేవిధంగా కౌలు రైతులకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని, ఉపాధి హామీ చేసిన వారికే ఇస్తామనడం సరికాదని ఆందోళన చేయడంతో అధికారులు సర్దిచెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వస్తాయని ఓపికతో ఉండాలని తహసిల్దార్ జగత్ సింగ్ , ఎంపీడీవో విజయ్ కుమార్‌లు తెలిపారు.

కొండపర్తిలో...

ఐనవోలు : కొండపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ గందరగోళానికి దారి తీసింది. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారులకు రావడం లేదని స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి వారి అడ్డుకొని పోలీసుల పహారా మధ్యలో గ్రామసభను ముగించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే హామీలు అమలు చేయాలని కోరారు.

చెల్పూర్ పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తనిఖీ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిరాథోడ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది పనితీరు అటెండెన్స్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ఆప్యాయతతో పలకరించి మందులు ఇవ్వాన్నారు.వైద్య సిబ్బంది సమయం పాలన పాటించాలన్నారు. సబ్ సెంటర్లకు వెళ్లే ఏఎన్ఎంలు క్రమం తప్పకుండా వెళ్లాలన్నారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, మురళీధర్, శ్రీనివాస్‌రావు, పరమేశ్వర్, శిరీష, కృష్ణవేణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు - ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ మహదేవపూర్

ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల మహాసభ గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అనంతరం ఆయన హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,మండలంలోని పేద విద్యార్థులు అనేక సమస్యలతో బాధ పడుతూ విద్యనభ్యసిస్తున్నారని ఆరోపించారు. వెంటనే విద్యారంగ సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంటర్, డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు హాస్టల్స్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మంత్రి శ్రీధర్‌బాబుకు విద్యారంగ సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ఫలితం శూన్యమన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా గోగుల స్వామి, దుర్గం కోటేష్, మండల కమిటీ సభ్యులుగా. అర్జిత్ సందేశ్, స్వామిరాజ్, రాజు, ఆయేషా సనా ఎన్నికయ్యారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అపోహలు నమ్మవద్దు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని, లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న అపోహలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం మండలంలోని పస్ర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన గ్రామసభలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులు కానీ గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిగణల్లోకి తీసుకొని తొలి జాబితాలు ప్రకటించడం జరుగుతుందని, పూర్తి పరిశీలన అనంతరమే తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఇప్పుడే కాకుండా ఎప్పటికైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆయా పథకాలకు అర్హత ఉన్న లబ్ధిదారులను కచ్చితంగా గుర్తించి అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని, నిజమైన అర్హులను గుర్తించిన అనంతరమే గ్రామ సభలలో పేర్లను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి పలు గ్రామాలకు చెందిన ప్రజలు జిల్లా మండల కార్యాలయల చుట్టూ తిరిగేవారని, నేడు గ్రామాలలోనే అధికారుల సమక్షంలో లబ్ధిదారులు ఎంపిక చేయడం గ్రామీణ ప్రజలకు ఎంతోగాను ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు రాని పక్షంలో అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రతిరోజు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నాయని, పలు పథకాలను లబ్ధి పొందని అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జోహార్‌రెడ్డి, తాహసిల్దార్ సృజన్, అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ పత్రిక శాఖ ములుగు జిల్లా కార్యదర్శిగా తమ్మల సమ్మయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా నవతెలంగాణ పత్రిక శాఖ కార్యదర్శిగా తాడ్వాయి నవ తెలంగాణ విలేకరిగా విధులు నిర్వహిస్తున్న తమ్మల్ల సమ్మయ్యను గురువారం నవ తెలంగాణ మేనేజర్ దేవేందర్‌రావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివరెడ్డి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా నవతెలంగాణ పత్రిక అభివృద్ధి తదితర అంశాల గురించి చర్చించారు. నూతనంగా ఎన్నికైన నవ తెలంగాణ ములుగు జిల్లా శాఖ కార్యదర్శి తమ్మల సమ్మయ్య మాట్లాడుతూ జిల్లాలో నవతెలంగాణ పత్రిక అభివృద్ధి, సర్క్యులేషన్ తదితర కార్యక్రమాలను ముందుండి అందరి సహకారంతో అభివద్ధి దిశగా కృషి చేస్తారని అన్నారు.కార్యక్రమంలో నవతెలంగాణ విలేకరులు జిల్లా స్టాఫర్ పిట్టల మధుసూదన్, జిల్లా ఎడిటివిటీ ఇన్చార్జి గౌస్‌పాషా, సర్క్యులేషన్ ఇంచార్జి రంగారావు, గోవిందరావుపేట సామ బుచ్చిరెడ్డి, ఏటురునాగారం విలేఖరి బిక్షపతి, వెంకటాపురం రాజేంద్రప్రసాద్, వాజేడు దామోదర్, నల్లబెల్లి వీరన్న, దామెర విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మహదేవ్‌పూర్ ప్రధాన కూడల్లో రోడ్లు అధ్వానం

రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద రోడ్డు పరిస్థితి గుంతలమయం ఉండి ప్రజలకు అసౌకర్యం ఉంటూ వచ్చిపోయే వాహనాలు నానా ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూడలిలో భారీ గుంతలు ఏర్పడి టు వీలర్ వాహనదారులు కింద పడిపోయి గాయాలైన పరిస్థితులు ఉన్నాయని, కార్లు లారీలు ఎన్నో ఆ గుంతలో పడి వాహనాలు చెడి పోతున్నాయని, వెంటనే రోడ్లను మరమ్మతు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ కోరారు. ప్రధాన రహదారులను ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా ప్రధాన రోడ్లపై దృష్టి సారించి శ్రీపాద విగ్రహం మూలమలుపు దగ్గర గుంతలు పడకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, వెంటనే రోడ్లు మరమ్మతులు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని సురేష్ కోరారు.

త్రోబాల్ క్రీడాకారిణి జ్యోతిని అభినందించిన గుడాల శ్రీనివాస్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

వెనుకబడిన ప్రాంతం పలిమెల మండలానికి చెందిన వికలాంగురాలు జ్యోతి రాష్ట్రం నుంచి ఎంపికై వివిధ దేశాలలో త్రోబాల్ అథ్లెటిక్స్ ఆటలలో పాల్గొనడానికి వెళుతున్న సందర్భంగా గురువారం మాజీ జెడ్పిటిసి భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ అభినందించారు. మునుముందు దేశ విదేశాలలో అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 23వ వార్డు రాజీవ్‌నగర్ కాలనీలో ప్రజాపాలనకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారందరికీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా లిస్టులో పేర్లు రానివారు భయపడాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరంగా కొన సాగుతుందన్నారు. భూభారత్ ద్వారా రైతులు కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్ కొరకు ఎంపీడీవో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ బియ్యం అక్రమ రవాలను కట్టడి చేస్తూ వచ్చే ఉగాది నుండి రేషన్ కార్డుపై సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమ కొరకు నిరంతరం కషి చేస్తున్న కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండదండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, స్పెషల్ ఆఫీసర్లు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రఘు, మున్సిపల్ ఏఈ మానస, 24వ వార్డు కౌన్సిలర్ మేకల రజిత, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, సిరిపా అనిల్.తదితరులు పాల్గొన్నారు.



గణపురం : సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కొండాపురం, ధర్మరావుపేట గ్రామంలో గ్రామ సభల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ తేది వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాలు సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల. మధ్యలో ఎంపిక జరగాలని నిష్పక్షపాతంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలులో భాగంగా 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామి. ఎంపీడీవో ఎల్ భాస్కర్. ఏవో ఐలయ్య. పంచాయతీ కార్యదర్శులు షఫీ. రమేష్ పాల్గొన్నారు



మొగుళ్లపల్లి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకే అందుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. మండలంలోని ఇస్సిపేట గ్రామంలో జరిగిన గ్రామ సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో పేదోడి సొంతింటి కల నేరవేరుస్తామన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేయడమే గ్రామసభల ఉద్దేశమన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ఈ నెల 26 నుండి అందించడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజ్యలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునీత, ఎంపిడిఓ హుస్సేన్, ఏ ఓ సురేందర్‌రెడ్డి, ఎంపిఓ రామకష్ణ, చిట్యాల మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ రఫీ పాల్గొన్నారు.

టేకుమట్ల : మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేయడానికి గ్రామ సభలను నిర్వహిస్తుందని చెప్పారు. గత పదేళ్లలో అప్పటి ప్రభుత్వం ఒక్క గ్రామసభ కూడా నిర్వహించలేదని, గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలకు విశేష స్పందన లభిస్తుంటే గ్రామసభలకు వచ్చిన స్పందన చూసి కొందరు ఓర్వలేక అసత్యపు ప్రచారం చేస్తు రాక్షసానందం పొందుతూ ప్రజలను తమ వైపు తిప్పుకోవాలని, లేనిపోని మాటలు చెబుతు ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ మాతృశ్రీ ఫౌండేషన్ అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్, తహసిల్దార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేగొండ : నిరుపేద కూలీలకు ఏటా రూ.12 వేలు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. ఉమ్మడి రేగొండ మండలంలోని కొత్తపల్లి, చెన్నాపూర్ గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. అర్హులైన చిట్ట చివరి లబ్ధిదారి వరకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరికి 6కిలోల సన్న బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. త్వరలోనే సన్నబియ్యం అందిస్తామని అన్నారు. గత పదేండ్ల నుండి టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులు అందించలేదని ఆరోపించారు. ఇప్పటినుండి అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తాహ సిల్దార్ శ్వేతారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, గోరి కొత్తపల్లి తాహ సిల్దార్ వీరభద్రం, వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నిధుల మళ్లింపు దుర్మార్గమైన చర్య

మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకట్‌రాణి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిధుల మళ్లింపు దుర్మార్గమైన చర్యని భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకట్రాణి అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకట రాణి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి సింగరేణి 2ఇంక్లైన్ గని వరకు సింగరేణి కార్మికులకు, నిత్యవసర సరుకుల కోసం వారాంతపు సంతకు వచ్చే ప్రజలకు, బొగ్గు లారీలకు ప్రయాణికులతో రద్దీగా ఉండే రోడ్డుపై వెళున్న ప్రజలు చాలా మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారనే ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అంబేద్కర్ సెంటర్ నుండి సింగరేణి 2ఇంక్లైన్ వరకు సింగరేణి సిఎస్ఆర్ నిధుల నుంచి నాలుగు కోట్ల రూపాయలను,టియుఎఫ్ఐ డిసి నిధుల నుండి ఆరు కోట్ల రూపాయల నిధులను (మొత్తం కలిపి 10 కోట్ల రూపాయల నిధులతో) నాలుగు లైన్ల రోడ్లు,డివైడరు, సైడ్ కాలువ నిర్మాణం పనుల కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి టెండర్ పనులు ప్రారంభించారు. 40శాతం పనులు పూర్తి అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఈ టెండర్ పనులు అసలే మొదలు పెట్టలేదనే నెపంతో సిఎస్ఆర్ నిధులు నాలుగు కోట్ల టెండర్ రద్దు చేసి ఆ పనిని ఎమ్మెల్యే సొంత మండలం గణపురం చెరువు సుందరీకరణ కోసం నిధులను తరలించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎమ్మెల్యేకు సొంత మండలం మీద ఉన్న శ్రద్ధ భూపాలపల్లి పట్టణ ప్రజలపై లేదని విమర్శించారు. తక్షణమే ఆ నిధులను వెనక్కి తెచ్చి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మేకల రజిత,బానోతు రజిత, ఆకుదారి మమత,ఎడ్ల మౌనిక,బద్ది సమ్మయ్య కోఆప్షన్ సభ్యులు వజ్రామణి,దొంగల ఐలయ్య టిఆర్ఎస్ అర్బన్ ప్రధాన కార్యదర్శి బిబిచారి, గండ్ర యువసేన నాయకులు మాదాసి శ్రీనివాస్,శ్రీకాంత్ పటేల్,రాకేష్,మనోహర్, సతీష్,శ్రీరామ్,శేఖర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

పీఏసీఎస్ చైర్మెన్ పన్నాల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్వేత సమక్షంలో ప్రజాపాలన గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తల్లి సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వగా, ఆ రాష్ట్రాన్ని పదేండ్లు రాబందుల్లా ప్రజా ధనాన్ని దోచుకుని, దొరల అహంకారపూరిత చర్యలు తీసుకుంటూ సచివాలయంలోకి సామాన్య ప్రజలను రాకుండా చుట్టూ కంచె వేసుకుని పాలిస్తున్న నైజాం పాలనను గద్దె దించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయం ఎదురుగా ఉన్న కంచెను తొలగించి ప్రజా పాలనకు రాష్ట్రంలో తెర లేపింది సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అని అన్నారు. అప్పటి నుండి ప్రజా పాలనలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం నిజమైన అర్హులకు చేరాలని ఇంటింటి సర్వే నిర్వహించారు అని అన్నారు. అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం పథకాలు అందేలా కుల ఘనన నిర్వహించిన మొట్ట మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత డిసెంబర్ 9తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత సంవత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశంలోనే ఏ పార్టీ చేయని రైతు పంట రుణమాఫీ రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తూ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి ఇప్పటికే 53000 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. గ్రూప్స్, మెడికల్ సంబంధిత ఉద్యోగాలు భర్తీ చేస్తే ఇంకా ఇరవై వేల ఉద్యోగాలు వచ్చే నెల వరకు భర్తీ చేసే అవకాశం ఉందని, బి.ఆర్.ఎస్. పార్టీ గత పదేండ్ల పాలనలో లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ, ప్రజా సంక్షేమాలతో దేశంలోనే సుపరిపాలన అందిస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు. వచ్చే గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టిందని, రైతులకు పెట్టుబడి సహాయం కోసం ఏడాదికి ఎకరానికి రూ.12వేలు అందిస్తూ రైతు భరోసా, మొట్టమొదటి సారి భూమిలేని నిరుపేదలకు కూడా ఏడాదికి రూ.12వేలు అందిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతున్నాయని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఎవరైనా ప్రజా పాలన దరఖాస్తు ఇచ్చిన కూడా పేరు రాకుంటే మళ్లీ వారికి ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవడానికి ఒకరోజును కేటాయిస్తుందని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. మండలంలోని పసర గ్రామం మండలంలోనే అత్యధిక జనాభా కలిగిన గ్రామం అని, ప్రజాపాలన గ్రామసభ చాలా ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, సంయమనం పాటించి శ్రద్ధగా అధికారులు చెప్పిన ప్రతి మాటను అవగాహన చేసుకుని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ సంబంధిత అధికారులు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పూజారి సాంబమూర్తి దశదినకర్మకు బియ్యం సాయం



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో రామాలయం మాజీ పూజారి మోత్కూరి సాంబ మూర్తి మృతి చెందారు. దశదినకర్మకు నాయకులు, గ్రామపెద్దలు ముత్తినేని లక్ష్మయ్య, మేడిశెట్టి పురుషోత్తంలు 50కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చాలా మంచివారిని, మన మధ్యలో లేకపోవడం (సాంబమూర్తి) చాలా మంచివారని అన్నారు. వారి వెంట దిడ్డి రాంబాబు, వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

టిఎస్ యుటీఎఫ్ అధ్యక్షుడు చావ రవి

నవతెలంగాణ-తాడ్వాయి



గత రెండేండ్లుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో టిఎస్ యుటీఎఫ్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడారు. గత రెండేళ్లుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఓ, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఆరేళ్లలో ఆదర్శవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, సృజన్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య ఎటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహిపతి సంతోష్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ములకాల వెంకటస్వామి, నాయకులు జి పురుషోత్తమ్, అల్లెం భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ల అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉత్తమ జర్నలిస్టు జాతీయ పురస్కారాలు-2024 అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ కోరారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా-2024 సంవత్సరానికి పాత్రికేయ పురస్కారాలు అందించేందుకు ఈ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. మీడియా మిత్రుల నైపుణ్యాలను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందజేస్తున్నందున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా డిజిటల్ మీడియా విభాగాల్లో పనిచేసే పాత్రికేయులు అవార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిభావంతులైన జర్నలిస్టులను గుర్తించడంలో భాగంగా జాతీయస్థాయిలో ఉత్తమ జర్నలిస్టులను ఎంపిక చేసి జర్నలిజం విలువలను మరింత బలోపేతం చేస్తున్నదన్నారు. తుది నిర్ణయం ఎంపిక కమిటీదేనన్నారు. పాత్రికేయులు దరఖాస్తులను ఈనెల31 లోగా http://forms.gle/uPfDjtKZhucQX2GR%6 లింక్ ద్వారాగాని, wji.telangana2017@gmail.comకు పంపించాలని, సందేహాల నివృత్తి కొరకు 9542882227, 9393746070 నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య డిమాండ్

నవతెలంగాణ-జనగామ



భార్యను చంపి ముక్కలు చేసిన భర్త అనే మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా ముఖ్య నాయకురాలు సౌందర్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అహల్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో వెంకట మాధవి మహిళను భర్త గురుమూర్తి అతి కిరాతకంగా చంపి శరీర భాగాలను ముక్కలు చేసి కుక్కర్లో వేసి ఉడికించడం వాటిని చెరువులో పడేయడం అత్యంత క్రూరమైన హేయమైన చర్యగా తీవ్రంగా ఖండించారు. జ్ఞానం లేని మృగాలు కూడా చేయవని మృగాలతో ఈ క్రూరుడ్ని పోల్చడం సరికాదన్నారు. వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ప్రతినిత్యం మహిళలపై జరుగుతున్న హింసను హత్యలు, అత్యాచారాల్ని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే అనునిత్యం మహిళలపై హింసలు పెరుగుతున్నాయన్నారు. ఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసి చేతులు దులుపుకుంటుందన్నారు. దోషులకు వెంటనే శిక్షలు పడకపోవడం ఏళ్ల తరబడి కేసులు నడవడం వల్లనే దోషులు రాజకీయ నాయకుల అండతో తప్పించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా వెంటనే గురుమూర్తి అనే మానవ మృగాన్ని చట్టపరంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు ఎం భవాని, దాసగాని సుమ, రమాదేవి, కొండ వరలక్ష్మి, సిహెచ్.శ్రీలత, బి.రమాదేవి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో పిల్లలను చేర్పించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిలుపునిచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశానుసారం గురువారం డివిజన్ కేంద్రంలో 10వ వార్డులో ప్రత్యేక కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిన్నమల్ల (గద్దర్) సాంబయ్య, కళాకారులు ఎడవెల్లి విజయ, గడిపె బాలయ్య తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, బొమ్మెర రవి, ముక్కెర సంపత్ కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సర్వే మళ్లీ చేపట్టాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసాపై చేపట్టిన సర్వే ప్రక్రియను మరలా చేపట్టి నిజమైన అర్హులకు అందించాలని సీపీఐ(ఎం) పార్టీ డిమాండ్ చేసింది. గురువారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ జరిగింది. ఈ మేరకు పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో అధికారులు చేసిన సర్వే తప్పుడు తడకలుగా ఉందని అన్నారు. సరియైన అవగాహనతో చేసిన సర్వేకాదని చాలావరకు అనర్హులైన వారి పేర్లను అర్హులుగా ప్రకటించారని, అర్హులుగా ఉన్నవారి పేర్లను లిస్టులో చేర్చలేదని ఆర్డీఓకు విన్నవించగా తిరిగి సర్వే చేపడతామని హామీఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడేపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు గట్ల మల్లారెడ్డి, కత్తుల రాజు, తోడంగల ఐలయ్య, మంద మహేందర్, నాయకులు వంగపండ్ల సోమయ్య, పోలాసు కిష్టయ్య చట్ల రాజు, నెల్లమంచ రాంరెడ్డి, రామగోని సతీష్, దాసరి కొమురయ్య పిట్టల నరేందర్, గొడిశాల యాదగిరి, లింగనబోయిన రాజు, దైద కుమార్, గ్రామస్థులు, పాల్గొన్నారు.

కడియం జోలికొస్తే ఖబడ్దార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాజకీయ విలువలు మరచి ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శలు చేయడం మాట్లాడటం తగదని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులుహెచ్చరించారు. నియోజకవర్గం కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, మండల యూత్ అధ్యక్షులు రాపోలు శివచరణ్ రెడ్డి, కార్యదర్శి నీలం యువరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాశి క్రాంతి కుమార్ మాట్లాడారు. ఎమ్మెల్యే కడియం నియోజకవర్గం ప్రజల సంక్షేమంకై దూరదృష్టితో ఆలోచించే నాయకు డని వర్ణించారు. ఈమధ్య మనోజ్‌రెడ్డి తనస్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, దళిత నాయకుడని చెప్పుకుంటున్న రాజయ్య బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యేగా ఉండి, పార్టీ పదవులు, ప్రభుత్వ పథకాలకు, పనులకు ఎలాంటి కమీషన్లు తీసుకోకుండా ఇచ్చాడా అని ప్రశ్నించారు.

ఈ సమావేశంలో రంగు రమేష్ , ఐలపాక శ్రీనివాస్, చింత జగదీష్, సన్నీ, షేక్ జానీ, కాసాని శ్రీకాంత్, ఇసురం క్రిష్ణ, మంగు రామక్రిష్ణ, మున్నీర్, సంపత్, రమేష్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఓకే కాన్పులో ఐదు మేక పిల్లలు

నవతెలంగాణ-పాలకుర్తి



మేకలు ఒకే కాన్పులో ఒక పిల్లకు జన్మనివ్వడం సహజం, రెండు పిల్లలకు జన్మనివ్వడం మరో సహజం, మూడు పిల్లలకు జన్మనివ్వడం అరుదు, నాలుగు పిల్లలకు జన్మనివ్వడం ఘటన, ఏకంగా ఐదు పిల్లలకు ఒకే కాన్పులో జన్మనివ్వడం వింత ఘటనగా జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మల్లంపల్లి గ్రామానికి చెందిన దేవరాయ లక్ష్మీసాయిలు దంపతులు కొన్ని సంవత్సరాలుగా మేకలను మేపుకుంటూ జీవనాన్ని గడుపుతున్నారు. తనకున్న మేకలలో ఒక్కో మేక ఒకటి లేదా రెండు లేదా మూడు మేక పిల్లలను జన్మనిస్తాయని, ఒక మేక ఏకంగా ఒకేకాన్పులో ఐదుమేక పిల్లలకు జన్మనివ్వడం ఆశ్చర్యాన్ని కలిగించిందని లక్ష్మి సాయిలు తెలిపారు. 5 మేక పిల్లల్లో నాలుగు ఆడమేక పిల్లలు, ఒకటి మగ మేక పిల్ల ఉందని లక్ష్మి తెలిపారు.

ఐదు మేక పిల్లలకు ఒకమేక జన్మనివ్వడంతో గ్రామంలోని ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చి మేక పిల్లలను వీక్షించారు.

పోలీసు పహారా మధ్య ప్రజా పాలన గ్రామసభ

నవతెలంగాణ-కొడకండ్ల



కాంగ్రెస్ ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆరు గ్యారెంటీలో నాలుగు గ్యారెంటీలను అమలుపరుస్తామని చేసిన వాగ్దానాలను నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ భరోసా రైతు కూలీలకు 12 వేల రూపాయల భరోసాను నెరవేర్చేందుకు ప్రజా పాలన గ్రామసభలు ఏర్పాటు చేయగా గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని రామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన పోలీస్ పహారా నడుమ వాదోపవాదాలతో గ్రామసభ నడిచింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలు భూములు ఇండ్లు ఉన్న వారికే రేషన్ కార్డులు మంజూరయ్యాయని అర్హులైన నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కార్యదర్శులతో పనిచేసే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని గ్రామసభలో టిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రమోహన్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందడం జరుగుతుందని అందులో అనుమానాలు ఏం లేవన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

- తుది జాబితాలుకావు, ముసాయిదా మాత్రమే
- లబ్ధిదారులు ఆందోళనకు గురి కావద్దు



నవతెలంగాణ-జనగామ

లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డు సభలో మూడవ రోజు కొనసాగుతోన్న ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సభల్లో చదివేవి తుది జాబితాలు కావన్నారు. ముసాయిదా మాత్రమేనని లబ్ధిదారులు ఆందోళనకు గురి కావద్దన్నారు. కొత్త దరఖాస్తులు కూడా తీసుకుంటాము అని స్పష్టం చేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది అన్నారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్యఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో కొత్త దరఖాస్తులు, అలాగే సర్వేలో సేకరించిన వివరాల మేరకు రూపొందించిన జాబితాలో గల అభ్యంతరాల దరఖాస్తులను అందించవచ్చని తెలిపారు.

ఎంపిడిఓ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు గాను స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా, స్థలం లేని వారిది రెండవ జాబితాగా ఈ సభల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. అందులోని వివరాలను సరిచూసుకోవాల్సిందిగా కోరారు. అలాగే లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఇదిఅర్హుల తుదిజాబితాకాదని, కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని తెలిపారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయగలరని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరాం, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గాదెపాక రామ్ చందర్, తహసీల్దార్ హుస్సేన్, డీసీఎస్ఓ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

- చిల్పూర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. గురువారం చిల్పూర్ మండలం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆపార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందించారు. ఈసందర్భంగా ముఖ్య సీపీఐ ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. మండలంలో అనేక మంది పేదలకు ఇండ్లు-ఇండ్లస్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వృద్ధులు, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళ పెన్షన్లు అందక, ఏళ్ల తరబడి ఎదురుచుస్తున్నారని తెలిపారు. మండలం సమగ్రాభివృద్ధి పట్ల పాలకులు శ్రద్ధపెట్టడం లేదని విమర్శించారు. కొత్తగా మండలం ఏర్పడినప్పటికి ప్రజాపాలన సౌలభ్యం కోసం స్వంత భవనాలను నిర్మాణం చేయలేదని అన్నారు.

ఈ ప్రాంతంలో చుట్టుతా రిజర్వాయర్లున్నప్పటికీ రైతుల పంటభూములకు సాగునీరు మాత్రం అందడం లేదన్నారు. మల్లన్నగండి ఎడమ కాలువతో సాగునీరు అందించాలని, మండలంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూముల్నీ కాపాడాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్య భూములకు హద్దులు నిర్ణయించి బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు, వరద కాలువ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి సాగునీరు అందించాలని, ఉపాధి హామీలో 20 రోజులు పనిచేస్తేనే ఆత్మయ భరోసానేది రద్దుచేసి, ప్రతీభూమిలేని పేదవారికి ఆత్మీయభరోసాకల్పించి ఆదుకోవాలన్నారు.లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాదం రమేష్, కమిటీసభ్యులు పోలు సంపత్, ఆవుల ప్రభాకర్, కర్రె నాగరాజు, పురుమాని లింగయ్య, పోలు శ్రీనివాస్, ఊరడి రవి, మ ల్లయ్య, సాదం రామరాజు, రాజు, ముడిక బీమయ్య, నారబోయన బిక్షపతి, సా దం చిన్న రాజు, బర్మ రవి, పిట్టల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాణాపురంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి : వామపక్షాలు



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాలని సీపీఐ(ఎం), సిపిఐ జిల్లా కార్యదర్శిలు మోకు కనకా రెడ్డి, సిహెచ్.రాజారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం), సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా బృందం బైపాస్ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ ఎన్‌హెచ్ హైవే 163 నుండి పసరమడ్ల-సిద్ధిపేట్ రోడ్డు వరకు నిర్మాణం చేస్తున్న ఔటర్ బైపాస్ రోడ్డు వల్ల బాణాపురం వద్ద రోడ్డును డమ్మీ చేసి రైల్వే ట్రాక్ నుండి సర్వీస్ రోడ్డు మీదుగా మళ్లీ బాణాపురం, పోచమ్మ గుడి వద్ద ఉన్న పాత రోడ్డుకు చుట్టూ తిరిగి రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని అని చెప్పారు. రోడ్డును బాణాపురం వద్ద డమ్మీ చేయడం ద్వారా ప్రజల రాకపోకలకు వాహనాల రాకపోకలకు చుట్టూ తిరిగి రావడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు. ముఖ్యంగా పేదల నివసించే కాలనీల ప్రజలకు సర్వీసు రోడ్డు చుట్టూ తిరిగి రావడం వల్ల మహిళలకు యువతులకు భద్రతాపరమైన సమస్యలు ఏర్పడతాయని అన్నారు. హైవేను క్రాస్ చేసే సందర్భంలో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు స్పందించి అండర్ పాస్ రోడ్డు ను ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, నాయకులు ఆది సాయన్న, పొత్కనూరి కనకచారి, ఆడే రమేష్, చీర శీను తదితరులు పాల్గొన్నారు.

అనర్హుల ఎంపికపై గ్రామసభల్లో అధికారుల నిలదీత



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా పాలన, కుల గణన దరఖాస్తుల పరిశీలన అనంతరం ఏర్పాటు చేస్తున్న గ్రామసభల్లో అధికారులను ప్రజలు నిలదీయడం తప్పడం లేదు. మూడవరోజు గ్రామసభల్లో భాగంగా గురువారం మండలంలోని పాలకుర్తి, గూడూరు, గోపాలపురం, హరిజనకాలనీ, గుడికుంట తండా, ముత్తారం, శాతాపురం, వావిలాల, చీమల బావి తండాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని ముత్తారం గ్రామంలో మినహా మిగతా గ్రామాల్లో ప్రజల నుండి నిరసనలు తప్పడం లేదు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలను అధికారులు గ్రామసభ ముందు ప్రవేశపెట్టడంతో ఒక్కసారిగా ప్రజల్లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. జాబితాలో పొందుపరిచిన పేర్లు తప్పులతడకగా ఉన్నాయని, అణహరులకు మాత్రమే పెద్దపీట వేసి అర్హులను విస్మరించారని వామపక్ష పార్టీల నాయకులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, గుమ్మడిరాజుల సాంబయ్యలు ఆరోపించారు. గ్రామ సభ ప్రవేశపెట్టిన జాబితాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లు ఉన్నాయని బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ఆరోపించారు. కేవలం అధికార పార్టీ నాయకులకు సంక్షేమ పథకాలను అందించేందుకే ప్రభుత్వం గ్రామ సభలను ఏర్పాటు చేస్తుందని విమర్శించారు. అనంతరం గ్రామసభల ప్రత్యేక అధికారులు పి శ్రీనివాస్, ఏ రాములు మాట్లాడుతూ జాబితాలో పేర్లు లేని లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామ సభలు సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. పాలకుర్తి గ్రామసభలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు అధికారులను నిలదీసేందుకు యత్నించడంతో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డిలు పోలీస్ సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. అధికారులను నిలదీసేందుకు ఎత్నించిన వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.

జాబితాల్లో అవకతవకలపై ప్రజల ఆగ్రహం

నవతెలంగాణ-నర్మెట్ట



సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై ప్రజలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన లిస్టును జాబితాగా రూపొందిస్తున్నారని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నిలదీతలు.. నిరసనలతో అధికారులు సమాధానం చెప్పలేక అధికారులు ఉదా యించిన ఉధంతాలు మండలం గురువారం జరిగిన గ్రామ సభల్లో వెలుగు చూసింది. మచ్చు పహాడ్, ఇసుక బాయితండ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రైతు ఉపాధి కూలీలకు గురించి, ఇందిరమ్మ ఇళ్లు రాకపోవడం ప్రజలు మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రీసర్వే చేసి సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసు కోవచ్చని తెలుపగా, ఇంకెన్నిసార్లు దరఖాస్తు చేయాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సమావేశాల్లో స్పెషల్ అధికారి ప్రదీప్, పంచాయతి కార్యదర్శి వంశి, ఏపిఓ రమాదేవి, ఎఈఓ భవాని, ఎంఈఓ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ

సంక్షేమ పథకాల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి అని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జనగామ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి సంక్షేమ పథకాల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా చేపడుతున్న ఆత్మీయభరోసా డాటాఎంట్రీ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. తప్పులు లేకుండా జాగ్రత్తగా సేకరించిన నివేదికలోని అన్ని పేర్లను ఆన్లైన్ చేయాలన్నారు. అదనపు కలెక్టరు వెంట ఎంపీడీవో సంపత్ కుమార్, ఏపీఓ డాటా ఎంట్రీ ఈజీఎస్ ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడియంకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులు మనోజ్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రంగు రమేష్, గ్రామశాఖా అధ్యక్షులు పోలబోయిన నరేష్, చిల్పూర్ గుట్ట డైరెక్టర్ మోతే మహేష్ హెచ్చరించారు. గురువారం చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మనోజ్‌రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా మనోజ్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని లేదంటే గ్రామంలో ప్రజలు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పిట్టల బాలయ్య, కరుణాకర్ రెడ్డి, కొయ్యడ రాందాసు, దున్నపోతుల వెంకటయ్య, బైరి సత్యనారాయణ, రొడ్డ సాంబయ్య, పల్లపు యాదగిరి, భాషబోయిన బాపురాజు, బైరి సాయి, నీల కరుణాకర్, పోలబోయిన బాపురాజు, తుపాకుల సాంబరాజు, శంకర్, పిట్టల వెంకన్న ఇనుగాల రమేష్, పల్లపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఈనెల 25 నుంచి28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి మునిగిల రమేష్ పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలోని అపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల రథసారథి సీపీఐ(ఎం) మహాసభలను అన్నివర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలన్నారు. నిత్యం పేదప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ అన్నారు. రాష్ట్రంలో రైతులు కార్మికుల పక్షాన నిత్యం ఆందోళన చేపడుతూ వాటి పరిష్కారం కోసం, సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. మహిళా హక్కుల కోసం నినదించేది సీపీఐ (ఎం) పార్టీ అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోరాటం చేస్తున్న విద్యార్థుల సమస్యల పైన ప్రభుత్వాలను నిలదీసే పార్టీ ఎర్రజెండా సీపీఐ(ఎం) అన్నారు. ఈ మహాసభలకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ కామ్రేడ్ బృందా కరత్, పోలిట్‌బ్యూరో సభ్యులు కామ్రేడ్ బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొడపాకయాకయ్య, శాఖకార్యదర్శి చిలుముల్ల భాస్కర్, శివునిపల్లి శాఖ కార్యదర్శి భూశెట్టి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీల కుట్రలను చీదరించుకుంటున్న ప్రజలు

టీపీసీసీ మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి

నవతెలంగాణ-పాలకుర్తి

సంక్షేమ పథకాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, గ్రామ సభలను అడ్డుకునే వారి కుట్రలను ప్రజలు చీదరించుకుంటున్నారని పిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందనే అక్కసతో గ్రామ సభల్లో బిఆర్ఎస్, బిజెపిలో కుట్రలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన కొనసాగిందని, అర్హులైన ఏ ఒక్కపేదవాడికి రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. గ్రామసభలను అడ్డుకునే సంస్కృతికి స్వస్తి పలికి పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పథకాలను స్వాగతించాలని సూచించారు. అర్హులను గుర్తించేందుకే గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పన్నీరు వెంకన్న, సలీం,`ఎనుగొండ రమేష్, ఎడవెల్లి సోమల్లయ్య, ఆకుల నాగరాజు, గుడ్ల వెంకన్న, సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, మామిండ్ల యాకయ్య, కొంగరి రాములు, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, శ్రీధర్, శివరాత్రి ఎల్లేష్ కుమార్, అంగిడి ఎల్లయ్య ,కుమార్, సలేంద్ర సంపత్ పాల్గొన్నారు.

అనర్హులకేనా....? అంటూ రోడ్డెక్కిన ప్రజలు

మేజర్ గ్రామపంచాయితీ ఎదుట నిరసన



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అర్హతలు ఉన్న తమను విస్మరించి, భూములు, భవనాలు, రాజకీయ పలుకుబడి ఉన్న అనర్హులకేనా... ప్రభుత్వ పథకాలు ఇస్తారా అంటూ నియోజకవర్గ కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ ఎదుట గురువారం ప్రజలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే తప్పులతడకగా నిర్వహించారని ఆరోపించారు. జాబితాలో ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అన్ని హంగులతో కూడిన ఇండ్లలో నివసిస్తున్న వాళ్లకు, ఈఅధికారులు సర్వే చేసి జాబితాలో అనర్హులైన పేర్లను ప్రకటించారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరైతే డబ్బులు తీసుకుని మరీ సర్వేలో అనర్హుల పేర్లు నమోదు చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఈమేరకు జీపిసిబ్బందిని నిలదీశారు.అధికారులు ప్రకటించిన జాబితాలో అనర్హులకే పథకాలు కేటాయించారని, ఒకే కుటుంబంలో ఇద్దరికంటే ఎక్కువ పేర్లు కూడా చేర్చారని, తక్షణమే జాబితాను రద్దుచేసి తిరిగి మరలా సర్వేచేసి రాజకీయాలకతీతంగా, పారదర్శకంగా అర్హులైన వారికి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శుక్రవారం జనవరి 24, 2025
www.navatelangana.com

పార్టీలకతీతంగా అర్హులను ఎంపిక చేయాలి

- పని దినాలతో సంబంధం లేకుండా
  ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి



నవతెలంగాణ-గార్ల:

అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతి డిమాండ్ చేశారు. మంగప తిరావు భవనంలో గురువారం జరిగిన సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశంలో సత్యవతి మాట్లాడారు. గ్రామ సభలలో తీసుకున్న ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో సర్వే చేసి రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల సీపీఐ(ఎం) అధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వేలో సుమారుగా 70 శాతం మందికి గ్యాస్ సబ్సిడీ, రైతు రుణాలు మాఫీ కాలేదని తమ దృష్టికి తీసుకు వచ్చారని వెంటనే అసమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ హయంలో పోడు సాగుదారులకు ఇచ్చిన పట్టాలకు బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడం లేదని వెంటనే బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, కార్యకర్తలు ఎం.అశోక్, ఎస్.నాగరాజు, ఎస్.ఉమావతి, టి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-పెద్దవంగర:

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప డుతున్న సంక్షేమ పథకాలను అందిస్తామని ఎంపీడీవో వేణు మాధవ్, తహ శీల్దార్ వీరగంటి మహేందర్, మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామినాయక్, ఏఈఈ రమ్యలు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో వారు పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందుతాయని తెలిపారు. అపోహలను నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ కోసం సర్వే చేపడుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలు కోసం అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లిస్టులో అర్హుల పేర్లు రాకున్నా, మళ్లీ అప్లై చేసుకోవాలన్నారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపచేస్తామని తెలిపారు. కాగా మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు జాబితాలో తమ పేర్లు లేవని, అనర్హులను ఎంపిక చేశారని అధికారులను నిలదీశారు. దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పర విమర్శలకు దిగారు. ఎంపీడీవో కలుగజేసుకుని ఇరు పార్టీల నాయకులును సముదాయించి, అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయాశాఖలకు సంబంధించిన అధికారాలు, ప్రజలు పాల్గొన్నారు.

భోజ్యాతండాలో రసాభాసగా గ్రామసభ..

- పేర్లు రాలేదని అధికారులను నిలదీసిన తండావాసులు



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

పలు పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ గ్రామసభలు రసాభాసగా మారుతున్నాయి. గురువారం మండలంలోని భోజ్యా తండా, ఈదుల కుంట తండా పంచా యతీలలో నిర్వహించిన గ్రామసభ స్థానికుల నిరసనల మధ్య రసాభాసగా కొనసాగింది. ప్రజాపాలన, మీ-సేవా సహా ఇతర మార్గాల ద్వారా ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా అర్హుల జాబితాను తయారు చేసి గ్రామసభల్లో ప్రదర్శించారు. అధికారులు జాబితాను చూపించి లబ్దిదారుల పేర్లు చదివిన వెంటనే అర్హులు ఆగ్రహావేశాలకు లోనయ్యారు.ఆ జాబితాలో తమలాంటి అర్హుల పేర్లు లేకుండా ఇప్పటికే పథకాలు పొందిన అనర్హులు పేర్లు ఎలా ఉన్నాయంటూ అధికారులను నిలదీశారు. అర్హతలు ఉన్నా గతంలోనూ దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేర్లు రాలేదని, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు ఇప్పుడు ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి, ఆవేదన, ఆగ్రహాన్ని బట్టబయలు చేశాయి. ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, రుణమాఫీ, పింఛన్లు అందడం లేదని, మహాలక్ష్మి డబ్బులను ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆయా గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించడమే కనిపించింది. జాబితాలను మళ్లీ సర్వే చేసి తయారు చేయాలన్న డిమాండ్ సర్వత్రా వినిపించింది. నిరసనలు, నిలదీతలు, ఆందోళనలతో అధికారులు తలలుపట్టుకున్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక మధ్యలోనే సభలను నిలిపివేసి వెనుదిరిగారు. ఈగ్రామ సభలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, ప్రత్యేకాధికారి శ్యాంకుమార్, ఏఎస్ఓ చంద్రశేఖర్, ఏఈఓ వినయ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు

- అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ..
- ప్రజలు ఆందోళన చెందవద్దు..



నవతెలంగాణ-తొర్రూరు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్‌లు అన్నారు. గురువారం 3, 7, 11, 15 వార్డులలో సభలు నిర్వహి ంచారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించామన్నారు. ఈ సభా కార్యక్రమానికి వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, తూర్పాటి సంగీతా రవి, కర్నె నాగజ్యోతి నాగరాజు, కొలుపుల శంకంట్ సమక్షంలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ముసాయిదా జాబితాను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. సంక్షేమ పథకాల కోసం నిరంతరం దరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రజలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేదీ అంటూ ఏదీ లేదని, ఎప్పుడైనా చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ కట్టు స్వామి, ఆర్ఐ రాజయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌దేవేందర్, వార్డ్ ఆఫీసర్లు ముస్తఫా, మీనేష్ కుమార్, రాంబాయి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు పాఠశాలలకు సేవలందించాలి

- డీఈవో డాక్టర్ రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

విద్య నభ్యసించి అభివృద్ధి లోకి వచ్చిన పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలకు అవసరమైన ఆర్థిక సేవలు అందించడానికి ముందుకు రావాలని మహబూబాబాద్ డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ లోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ వేదిక పైకప్పును ఎన్నారై బొడ్ల సత్యనారాయణ-శారద దంపతుల తరపున నెల్లూరి రమణ గుప్తా, వడ్ల అప్పారావు బాలవికాస బాధ్యులు తిరుపతి ఆధ్వర్యంలో వేదిక పైకప్పును ఏర్పాటు చేయగా రవీందర్ ప్రారంభించి మాట్లాడారు. పూర్వ విద్యార్థులు గుడ్ల సత్యనారాయణ-శారదలు వారి అమ్మానాన్న గుడ్ల శాంతాలక్ష్మీ-రంగనాయకుల జ్ఞాపకార్థం రూ.మూడు లక్షల విలువైన వేదికపై కప్పును ఏర్పాటు చేశారని తెలిపారు. వారి సేవలు అమూల్యమైనవన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్య సిరినాయక్, జిల్లా విద్యాశాఖ డీఎస్‌వో అప్పారావు, ఉపాధ్యాయులు, కేదాసు వాసుదేవ్, బి.శ్రీరామ్, కె.భరత్ వ్యాస్, మాధవి లతా బి.రామ్మోహన్‌రావు, అశోక్‌రెడ్డి, శ్రీదేవి కళ్యాణి, శోభ, జవహర్‌లాల్ పద్మావతి, దివ్యభారతి, రవీందర్, నరేష్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

కౌన్సిలర్ సోమయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్ సుర్జపు సోమయ్యను సీపీఐ(ఎం) నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. మున్సిపల్ పాలక మండలి పదవీ కాలం ముగిసినందున ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుడ్డెల రామ్మూర్తి, సీపీఐ(ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకయ్యలు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- డోర్నకల్ లో ఆకస్మికంగా తనిఖీ
- విస్తృతంగా పర్యటన



నవతెలంగాణ-మరిపెడ/మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి అన్ని సబ్జెక్టులపై అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. గురువారం మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు .ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న విద్య బోధనల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు బోధించాలని సూచించారు. పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయనిఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, నూతన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం రుచికరంగా అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టడీ రూంలు ఎప్పటికీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, సూచించారు. పాఠశాలలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం డోర్నకల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బలపాల పీహెచ్‌సీలను కలెక్టర్ తనిఖీ చేసి ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రికి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రి లో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుండి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌లు తదితరులు ఉన్నారు.

పీఆర్‌సీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పీఆర్‌సీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక నలంద పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య అధ్యక్షతన తొర్రూర్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ పీఆర్‌సీ గడువు జులై 2023కే ముగిసినందున పీఆర్‌సీ నివేదిక తెప్పించుకొని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ శాస్త్రీయంగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా నివేదిక ఇవ్వాలని, ఈకుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, గురుకులాల పాఠశాల సమయాన్ని శాస్త్రీయంగా రూపొందించాలని, కేజీబీవీ ఉపాధ్యాయినిలకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, సీపీఎస్ రద్దుపరిచి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ నర్సిరెడ్డి తనను ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయుల కోసం నిబద్ధతతో, నిజాయితీగా, నిక్కచ్చిగా వ్యవహరించి ఉపాధ్యాయుల సమస్యల సాధనలో శక్తివంచన లేకుండా కృషి చేశాంన్నారు. తిరిగి మార్చిలో జరగబోయే ఎన్నికలలో మళ్లీ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఉపాధ్యాయులు గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనార్ధనాచారి, రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు భిక్షపతి, మండలాల బాధ్యులు వెంకన్న, వెంకటేశ్వర్లు, రంజిత్, వంశీకృష్ణ, జనార్దన్, పార్వతి, యాకయ్య, లింగరాజు, చైతన్య, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు మల్లేశం, అనిల్, సతీష్, రమేష్, శ్రీనివాస్, కేజీబీవీ ఉద్యోగులు సుమలత, సబిత, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సోమేష్, బంధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ బైకాట్.. కౌన్సిలర్లు వాకౌట్..!

- ఆగ్రహంతో వెనుతిరిగిన మున్సిపాలిటీ పాలకమండలి
- ఆ 60 పనుల సంగతేంటి..?
- 27 నుంచి ప్రత్యేకాధికారి పాలన
- చివరి సమావేశం రసాభాసా..!



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గ ముగుస్తున్న రెండు రోజుల ముందు నిర్వహించిన చివరి పాలకవర్గ సమావేశం రసాభాసాగా ముగిసింది ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు సాక్షిగా నిర్వహించిన చివరి మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశం అర్థాంతరంగా వాయిదా పడింది. దీంతో అత్యవసరంగా చేపట్టవలసిన 60 పనులకు సంబంధించిన తీర్మానాలు నిలిచిపోయాయి. ఈనెల 26తో పాత మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుంది. 27 నుంచి ప్రత్యేకాధికారి పాలన చేపట్టనున్నారు. ప్రత్యేక అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు అధికారాలు ఇస్తారని భావిస్తున్నారు. మున్సిపాలిటీలో ఇప్పటివరకు చేపట్టిన అత్యవసర పనులకు సంబంధించిన 60 పనులకు తీర్మానం ఉంటేనే బిల్లులు చెల్లించవలసి ఉంటుంది లేదంటే ప్రత్యేక అధికారి అనుమతి కావాల్సి ఉంటుంది పూర్తి వివరాల ప్రకారం మున్సిపల్ పాలకమండలికి చివరి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు కౌన్సిలర్‌లు మాట్లాడుతూ గత మున్సిపల్ సమావేశంలో ప్రతి వార్డుకు అభివృద్ధి పనుల కోసం రూ.ఐదు లక్షలు కేటాయించాలని తీర్మానం చేసినామని, ఆతీర్మానాన్ని మున్సిపల్ కమిషనరొ మినిట్స్ లో రాయలేదని ఈసమావేశంలో తీర్మానం చేసి ఒక్కొక్క వార్డుకు రూ.ఐదు లక్షల కేటాయించాలని పట్టుబట్టారు. దీంతో కమిషనర్ నోముల రవీందర్ మాట్లాడుతూ జనరల్ ఫొండ్ నిధులు లేవని తాను తీర్మానం చేయలేనని విస్మరించారు. మున్సిపల్ పాలకమండలి చేసిన తీర్మానాన్ని ఎందుకు మున్సిపల్ మినిట్స్ లో రాయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి కమిషనర్ నిరాశక్తిగా వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి బైకాట్ చేసి లేచి వెళ్లిపోయారు. దాంతో ఆగ్రహించిన కౌన్సిలర్లు వాకౌట్ చేసి బహిష్కరించి సమావేశం నుంచి బయటికి వచ్చారు. దీంతో సమావేశం రసాభాసగా ముగిసినట్లు అయింది. ఈసమావేశంలో చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్జపు సోమయ్య కౌన్సిలర్లు లక్ష్మారెడ్డి, మార్నేని శ్రీదేవి, డీఈ ఉపేందర్ మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'మున్సిపల్' ప్రస్థానం..





- ఘనంగా వీడ్కోలు
- కరోనాను అధిగమించి అభివృద్ధి
- మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలకు నోడయాస్
- రూ.50 కోట్ల కోసం వేంకు వినతి
- ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

నవతెలంగాణ- మహబూబాబాద్

మహబూబాబాద్ అభివృద్ధి కోసం గత ఎన్నికల ముందు కేసీఆర్ ప్రకటించి చేపట్టిన అభివృద్ధి పనులకు రావలసిన నిధులు ఎస్‌డీఎఫ్ రూ.50 కోట్లు విడుదల చేయాలని ఈప్రాంత నాయకుడు అయిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కోరినట్లు ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపల్ పాలకమండలి వీడ్కోలు సమావేశం స్థానిక పీఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పాలకమండలి పదవీకాలం ఈనెల 26తో ముగుస్తున్నందున గురువారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో పాలకమండలి కౌన్సిలర్లను ఘనంగా పూలమాలలు, శాలువాతో సన్మానించారు. అధికారికంగా ఏర్పాటు చేసిన ఈసమావేశంలో ఎమ్మెల్సీ పాల్గొని మాట్లాడారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్, ఎమ్మెల్సీ స్టాంపు డ్యూటీ, 15 ఫైనాన్స్ పట్టణ ప్రగతి నిధులతో మున్సిపాలిటీలలో జంక్షన్ అభివృద్ధి, తాగునీటి వనరులతోపాటు ప్రత్యేక పనులు చేయాలని నిబంధనలతో కూడిన మంజూరి వస్తుందన్నారు. శివారు కాలనీ పేదలతో ముడిపడి ఉన్న గ్రామీణ సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ అయినా మహబూ బాబాద్ పట్టణం అభివృద్ధి చెందాలంటే శివారు కాలనీలో అభివృద్ధికి సీసీరోడ్లు, మురికి కాలువలు కేటాయించవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం సీసీ రోడ్లు, మురికి కాలువల అభివృద్ధి కోసం తాను గతంలో కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఎస్‌డీఎఫ్ (స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్) నుంచి రూ.50 కోట్లు మంజూరు చేయించానన్నారు. పాలకమండలి కౌన్సిలర్లు కష్టపడ్డారని, పనిచేశారని కరోనాను అధిగమించి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఈసమావేశానికి వచ్చిన మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లను వేదికపై ఆహ్వానించలేదు. దీంతో కవిత తాత్కాలికంగా వేదిక పైకి వచ్చి కౌన్సిలర్లను సన్మానించి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ వేదిక కింద నుంచి వెళ్లిపోయారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మారినేని వెంకన్న కమిషనర్ నోముల రవీందర్, మున్సిపల్ సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్ సుర్జపు సోమయ్య, మహిళల తరఫున కౌన్సిలర్ మారినేని శ్రీదేవి మాట్లాడారు. కౌన్సిలర్లందరికి జ్ఞాపకలు అందజేశారు

- వందలాది పనులు.. రూ.కోట్లాది నిధులు...
- 535 పనులు రూ.124 కోట్ల నిధులు
- మానుకోట మున్సిపల్ పాలకమండలి ప్రగతి..

మహబూబాద్ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మూడోసారి అధికారంలోకి వచ్చిన పాలకమండలి ఈఐదు సంవత్సరాల కాలంలో వందలాది పనులు తీసుకురాగా రూ.కోట్లాది నిధులతో అభివృద్ధి చేశారు. ఈఐదేళ్లలో సాధించిన ప్రగతి నివేదికను గురువారం మహబూబాబాద్ గ్రాండ్ పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆవిష్కరించారు. నివేదిక ఆధారంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ జీవో ఎంఎస్ నెంబర్ 43 ప్రకారం 2011 సెప్టెంబర్ మూడవ తేదీన ఏర్పాటైంది. జీవో ఎంఎస్ నెంబర్ 569 ప్రకారం 2011 నవంబర్ 28న 36 వార్డులో 78 కిలోమీటంల్లు కలిగిన మానుకోట పట్టణం గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ హోదాను సాధించింది. గ్రేడ్-2 మున్సిపాలిటీ హోదాతో సుమారు 85 వేల జనాభాతో 25,525 నివాస గృహాలతో 19076 మంది నివసించు వారితో పట్టణం కొనసాగుతుంది. మూడవ మున్సిపల్ పాలకమండలి 2010 జనవరి 27న ప్రమాణస్వీకారం చేయగా 20 25 జనవరి 26న పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో 36 వార్డులకు చెందిన కౌన్సిలర్లు మొత్తం 1,535 పనులు రూ.124 కోట్ల 1 లక్ష 68 వేలతో చేపట్టారు. ఎట్టకేలకు మున్సిపల్ పాలకమండలి పదవీకాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారి పాలన రానుంది.

నల్లు శ్రీకాంత్ రెడ్డికి మాతృవియోగం

- పరామర్శించిన మంత్రి పొంగులేటి



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ నల్లు శ్రీకాంత్‌రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి నల్లు పద్మ(60) బుధవారం రాత్రి అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బురహాన్ పురంలోని శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో గురువారం పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు నల్లు అశోక్‌రెడ్డి, కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంత్రి వెంట ఇరిగేషన్, కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జిల్లా డీసీసీబీ చైర్మన్ తాళ్లూరి బ్రహ్మయ్య, నూకల అభినవ్‌రెడ్డి, పానుగోలు రాంలాల్, గంధసిరి అంబరీష, కాంగ్రెస్ నాయకులు పాశం నరేష్‌రెడ్డి, ఖమ్మం జిల్లా నాయకులు కళ్లెం జానారెడ్డిలు ఉన్నారు.

- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..

ఖమ్మం జిల్లా పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌ఛార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు, కోట వెంకట్‌రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, కుడితి వెంకట్‌రెడ్డి, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, రామసహాయం, రఘునందన్‌రెడ్డి, కుడితి నర్సింహారెడ్డిలు నల్లు పద్మకు నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో నల్లబోలు ప్రవీణ్‌రెడ్డి, తేజావత్ నెహ్రూ, తేజావత్ భరత్, మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్, రాచంకొండ అంజి, ఈర్ల రవి, తదితరులున్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

- ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖాధికారి జినుగు. మరియన్న



నవతెలంగాణ-మహబూబాబాద్

మామిడి తోటలలో సస్యరక్షణ చర్యలతో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న కోరారు. గురువారం నెల్లికుదురు, తొర్రూరు, కేసముద్రము తదితర మండలాలలోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న మామిడి తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్శనలో అధికారి వెంట రైతు బొల్లు అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్‌లు ఉన్నారు.

గంగమ్మగుడిలో ముసలి ప్రవేశం..!

- పాకాల సరస్సులో ముసలిని వదిలిన అటవీ శాఖ సిబ్బంది



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని కొల్లాపురం గ్రామంలో పాకాల వాగు సమీపంలో ఉన్న గంగమ్మ గుడిలోకి ముసలి ప్రవేశించింది. కొల్లాపురం గ్రామానికి చెందిన స్థానికులు గుడిలో ఉన్న ముసలిని గమనించి గూడూరు అటవీ శాఖ రేంజ్ అధికారి బి.సురేషకు సమాచారం అందించారు. వెంటనే అటవీశాఖ సిబ్బందిని కొల్లాపురం పంపించి గూడూరు రేంజ్ కార్యాలయానికి తరలించి అక్కడినుండి పాకాల సరస్సులో వదిలేశారు.

గ్రామాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే

- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అండతో అభివృద్ధి చేస్తా
- సర్పంచ్ అభ్యర్థిగా తొర్రూర్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ వీరగాని మల్లేశం గౌడ్



నవతెలంగాణ-నెల్లికుదురు

మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అండతో మాజీ ఎంపీ, బీఆర్ ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవితల సహకారంతో ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీం దర్ రావుల సహ కారంతో అధిక నిధులు తీసుకొచ్చి నెల్లికుదురు గ్రామాన్ని అన్ని రంగాలుగా సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకే సర్పంచ్ భారీలో ఉంటున్నానని ఏఎంసీ మాజీ డైరెక్టర్, తెలంగాణ ఉద్యమకారుడు వీరగాని మల్లేశంగౌడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అభివృద్ధిపై దృష్టి సారించినందుకు కలిసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్న పెద్ద సమస్యను గుర్తించి ఆసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఈసందర్భంగా తెలిపారు. గ్రామస్తులు ఆదరించండి అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి మీ వెంట ఉండి మీ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. అందుకోసం గ్రామస్తులు, యువత, మహిళలు, ఉద్యోగులు, మేధావులు, కార్మికులు, కర్షకులు సహకరించాలని తెలిపారు. వీరి వెంట విద్యాసాగర్ ఉన్నారు.

మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ మహదేవపూర్



మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన దుర్గం మల్లయ్య (ఆటో మల్లయ్య) మిర్చి తోటలో గురువారం రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలేన్ సీడ్స్ కంపెనీ సుచిత్ర కంపెనీ సేల్స్ ఆఫీసర్ శివాజీ, డిస్ట్రిబ్యూటర్ కట్కుం అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ పోలేన్ సీడ్స్ కంపెనీ సుచిత్ర కంపెనీ విత్తనాలతో మిర్చి పంట అధిక దిగుబడినిస్తుందని తెలిపారు. ఎకరానికి 30క్వింటాలపైన దిగుబడితో కాయ మంచి ఆకర్షనీయమైన ముదురు ఎరుపు రంగు, చిక్కటి దగ్గరికాపు, మంచి,గింజ శాతం ఎక్కువగా ఉండి మార్కెట్లలో మంచి ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు దాదాపు 200మంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలోని నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన షేక్ రహీం చికెన్ సెంటర్లో పని చేస్తూ వారి ఇంటిని పోషించుకునేవాడు. రహీం మూడు రోజుల క్రితం మహారాష్ట్రలోని సిరివంచ ఉర్సుకు వెళ్లి తిరిగి మహదేవపూర్ వస్తుండగా బైకు అదుపుతప్పి కింద పడిపోవడతో రహీం తలకు బలమైన గాయలు తలగడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రహీం తల్లిదండ్రుల పరిస్థితి తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మెన్ అయిలి తిరుపతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రహీం మృతదేహానికి నివాళ్లర్పించారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కూడా పాల్గొన్నారు.

గ్రామసభల్లో ప్రజలు సహకరించాలి

ప్రతీ ఒక్కరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షులు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజాపాలన గ్రామ సభలకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షులు దండు రమేష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషక్ కార్డులు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాలపై అర్హులైన లబ్దిదారులకోసం నిర్వహించే గ్రామ సభల్లో గ్రామ అధ్యక్షులతో పాటుగా నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామసభలకు వచ్చిన అధికారులకు ప్రజలందరూ సహకరించాలని, ఏమైనా పొరపాట్లు జరిగితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సరి చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎవరు దళారులను ఆశ్రయించవద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వస్తుందన్నారు.



ఉపాధిహామీ పనులతో సంబంధం లేకుండా రూ.12 ఇవ్వాలి

ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్

నవతెలంగాణ-మల్హర్‌రావు


ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని యునైటెడ్ ఫోరమ్ పర్ (ఆర్టీఐ) సమాచార హక్కుచట్టం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్‌యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ అర్హులైన పేదలందరికీ అందించాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మంజూరు చేయాలని కోరారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, పెంచిన పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చే పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేయబోయో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా ప్రత్యేకంగా చేయాలని తెలిపారు.

ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నాలుగో రోజుకు చేరిన రిలే దీక్షలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో తెలంగాణ విద్యుత్ అర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ కెటిపిపి జెఏసి ఛైర్మన్ అల్లం ఓదెలు, కన్వీనర్ బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి నాల్గో రోజుకు చేరుకున్నాయి.రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం-58 జెన్‌కో అధ్యక్షులు ఎలకంటి రఘోత్తం రాష్ట్ర నాయకులు పుట్టపాక కిరణ్. పొనగంటి శ్రీపాల్‌రావు, బుర్ర కుమారస్వామి, రిజినల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లింగంపల్లి రాజేశ్వరరావు. తోట మల్లిక్, కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న 23000మంది ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ అనే న్యాయమైన కోరిక వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దీక్షలో కూర్చున్న వారు ఛైర్మన్ అల్లం ఓదెలు ట్రెజరర్ మణిరత్నం వోనపాకల సంపత్ కుమార్, రాజిరెడ్డి, శంకర్, సల్లాఉద్దీన్, రవి, రాజేందర్, శ్రీపాల్‌రాజు, సుధాకర్, ప్రవీణ్, నెల్సన్, సుదర్శన్, రవిందర్, రాజయ్య, కర్ణాకర్, సమ్మయ్య, శ్రీనివాస్, కొమురయ్య, ఇనుగాల కుమార్, రాజేశ్వర్, సతీష్ పాల్గొన్నారు.



ఎల్టా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు

ఆంగ్లంలో ప్రతిభ కనపర్చిన వైష్ణవి

నవతెలంగాణ-టేకుమట్ల

జిల్లాలోని 11మండలాల నుండి వచ్చిన ఉన్నత పాఠశాలలో చదివే 8.9తరగతుల విద్యార్థులకి జిల్లాస్థాయి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలంపియాడ్ వక్తృత్వ పోటీలు నిర్వహించారు. టేకుమట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ 8 తరగతి విద్యార్థిని వైష్ణవి తృతీయ స్థానం సాధించినట్టు ఎంఈవో సుధాకర్, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు అనిత తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని అంతర్గత శక్తులను బహిర్గత పరచాలని, ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ భాష నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఈ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. జిల్లా అధ్యక్షులు బాలశౌరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆంగ్లంలో మెటీరియల్స్ తయారు చేసి అందిస్తుందని తెలిపారు. విద్యార్థిని వైష్ణవిని ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉమ్మడి పరీక్షల బోర్డు ఒంటేరు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలశౌరెడ్డి, గిరిధర్ అంగ్లం టీచర్ అనిత అభినందించారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని కొత్తపల్లి (బి) గ్రామానికి చెందిన ఆకుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని గురు వారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరా మర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, జిల్లా నాయకులు పున్నం రవి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోయిల క్రాంతి, గ్రామ కమిటీ అధ్యక్షులు భూతం నరసయ్య, నాయకులు లింగంపల్లి రామారావు, భూతం రమేష్, మెరుగు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంధాన్ని జాతీయ జెండా గద్దెపై ఉంచాలి

డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జనవరి 26రోజు నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవంలో భాగంగా జాతీయ జెండా గద్దె దిమ్మెపై భారత రాజ్యాంగ గ్రంథాన్ని నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరులతో రవీందర్ మాట్లాడారు.ధర్మసమాజ్ పార్టీ తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన చేసి ఆధ్వర్యంలో లక్ష పోస్ట్ కార్డు సీఎం రేవంత్ రెడ్డి గారికి పంపియడానికి భారత రాజ్యాంగ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో జనవరి 26 రిపబ్లిక్ డే నాడు పెట్టాలని ప్రభుత్వ ప్రభుత్వ సంస్థలలో ప్రార్థన ప్రతిజ్ఞ స్థానంలో ప్రియాంబుల్ చదవాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రార్థన ప్రతిజ్ఞ సమయంలో రాజ్యాంగ పీఠికను చదవాలని డిమాండ్ చేస్తూ పోస్టు కార్డు మీద రాసి దానిని సెక్రటేరియట్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేరే విధంగా పంపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆఫీస్‌లో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎంబి రావు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ గడప చక్రపాణి, ఎం జే ఎస్ జిల్లా కన్వీనర్ బోయిని జగన్ మహారాజ్, సంజీవరావు, జెసి డాక్టర్ రాజు, రామకష్ణ జగన్ ఎంజేస్ నాయకులు దొమ్మటి రవీందర్, బండారి మధు, బోయిన ప్రసాద్, కల్లపెల్లి సదయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు నగదు బహుమతి ప్రోత్సహకాలు

నవతెలంగాణ మహదేవపూర్



సీఎం కప్ పోటీల్లో భాగంగా జిల్లా స్థాయిలో మహదేవపూర్ మండల క్రీడాకారులు వాలీబాల్,కబడ్డీలో మొదటి బహుమతి గెలుచుకోగా క్రీడాకారులకు గురువారం స్థానిక జెడ్‌పిఎస్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో క్రీడాకారుల సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరయ్యారు. కబడ్డీ,వాలీబాల్ ఫైనల్లో మొదటి బహుమతి గెలుచుకున్న క్రీడాకారులకు సహకార బ్యాంకు ఛైర్మన్ ఛైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి రెండు జట్లకు ఐదు వేల చొప్పున పదివేల రూపాయలు దుద్దిళ్ల శ్రీనుబాబు గారి ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకం అందజేశారు. తదనంతరం మొదటి బాహుమతి గెలుచుకున్న కబడ్డీ, వాలీబాల్ జిల్లా స్థాయిలో థర్డ్ ప్రైజ్ గెలుచుకున్న బాలికల పాఠశాల సీనియర్ టీమ్‌ను, క్రీడాకారులను సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం,ఉత్సాహం,ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు స్కూల్ టీచర్లు, కార్యకర్తలు విద్యార్థులు అభిమానులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సహకార సంఘం ఛైర్మెన్, మాజీ జెడ్పీటీసీ చల్లా తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనిసహకార సంఘం ఛైర్మెన్, మాజీ జెడ్పీటీసీ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుదురుపల్లి,ఎడపల్లి గ్రామాలల్లో నిర్వహించిన గ్రామ సభలకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రనాద్ రాథోడ్, ఎంపీడీఓ కే వెంకటేశ్వర్లు ,అధికారులు గ్రామస్థులు,సిబ్బంది నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో ప్రారంభమైన క్రీడోత్సవాలు

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు గురువారం లాంఛనంగా ప్రారంభించారు.అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రధాన న్యాయమూర్తిగారు కాసేపు ఆహ్లాదంగా గడిపారు. స్వయంగా క్యారం బోర్డు, చెస్ ఆడి అందరిని ప్రోత్సహించారు. రోజువారీ బిజీ జీవితాల్లో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్. విష్ణువర్ధన్‌రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు పగడాల ఆనందరావు, పరమేశ్వర్,మంగళంపల్లి రాజకుమార్, ఇందారపు శివకుమార్, ఎన్. ప్రశాంత్, పరానంది సురేందర్, ఎం.డి. రఫీక్ , మచ్చ వసంత, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బడి పిల్లలకు కలిగించే క్రీడా స్ఫూర్తి అసలైన రాజ్యాంగ స్ఫూర్తి

చల్వాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గండు కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



బడిలో విద్యార్థులకు కలిగించే క్రీడా స్ఫూర్తి అసలైన రాజ్యాంగ స్ఫూర్తి అని చల్వాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గండు కుమార్ అన్నారు. గురువారం సర్వాయి మోడల్ పాఠశాలలో 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుమార్ మాట్లాడుతూ పుస్తకాల్లో ఉన్నటువంటి విద్య బోధించడం మంచి మార్కులు సాధించే విధంగా తీర్చిదిద్దడం ఒక ఎత్తైతే శారీరకంగా మానసికంగా, ఆట పోటీలలో ధృఢంగా తయారు చేయడం మరో ఎత్తు. విద్యార్థులకు బడిలో పాఠాలతో పాటు ఆటపాటల మీద కూడా కొంత సమయం కేటాయించాలి వారికి ఆట పోటీలను నిర్వహించాలి. ప్రతి రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఆట పోటీలు నిజమంగా రాజ్యాంగ స్ఫూర్తిని ఇచ్చేలా పిల్లలను బలోపేతం చేస్తాయన్నారు. 26 గణతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి పిల్లలకు ఆట పోటీలు కండక్ట్ చేశామని ఇందులో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, లంగడి, క్యారమ్స్ చెస్ అన్ని రకాల ఆట పోటీలను నిర్వహించి విద్యార్థులను ఉత్తేజింపజేశామన్నారు. మానసికల్లా సంతో విద్యార్థులు చాలా సంతోషంగా ఆట పోటీలలో పాల్గొన్నారు ఉత్సాహవంతులుగా తీర్చిదిద్దారు ఈ ఆట పోటీలు మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ, స్కూల్ పీటి శ్రీనివాస్‌కు ఉపాధ్యాయ బృందం పూర్తిగా సహకరించి విద్యార్థులను ఆనందంగా క్రీడల్లో పాల్గొనేలా చేశారు. గెలుపొందిన విద్యార్థులందరికీ, ఉపాధ్యాయ బృందానికి వ్యాయామ ఉపాధ్యాయునికి ప్రిన్సిపల్ గండు కుమార్ అభినందనలు తెలిపారు.

ఇల్లు దగ్ధం బాధితుని కుటుంబానికి తుడుం దెబ్బ చేయూత

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం వెంగళాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోనెపెల్లి గ్రామానికి చెందిన రోకలి ముత్తయ్య గారి ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైపోయింది. అది తెలుసుకున్న తాడ్వాయి తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం సందర్శించి, పరామర్శించారు. వారి కుటుంబానికి బియ్యం, పప్పు, ఉప్పులు, నూనె, కారం, నూతన వస్త్రాలు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నికి ఆహుతి అయిన రోకలి ముత్తయ్య కుటుంబం పేద కుటుంబమని, ప్రభుత్వం తక్షణ సహాయం చేయాలని డిమాండ్ చేశారు. దాతలు ఎవరైనా ఉన్నా వారి కుటుంబానికి ఆదుకుని, చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, తుడుందెబ్బ సలహాదారు తాటి నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం సుదర్శన్, గ్రామపెద్దలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వాజేడు

ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్-తెలంగాణ నూతన క్యాలెండర్‌ను వాజేడు తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరే జనరావు మాట్లాడుతూ ఏజెన్సీలోని విద్యార్థుల విద్య ప్రమాణాల పెంపునకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని వివిధ పాఠశాలలలో పని చేస్తున్న లితాత్కాలిక స్కాంవెంజర్స్‌కు గౌరవ వేతనం చెల్లించాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఏనుమరేటర్స్‌కు గౌరవ వేతనం విడుదల చేయాలని, ఏజెన్సీలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు మూత పడుతున్నందున ప్రత్యేక డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వాజేడు అధ్యక్షుడు ఉండం రాంబాబు, ప్రధానకార్యదర్శి అట్టం సాగర్ , సభ్యులు సోడి రాంబాబు, గొంది కౌసల్యా పిరిల సడాలీ, సతీష్ కుమార్, చింతా మనోజ్ గొంది వెంకీ పాల్గొన్నారు.



గ్రీన్‌వుడ్ వార్షిక క్రీడోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ మహదేవపూర్

మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలను గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దఢత్వంతో పాటు మానసిక కలుగుతుందన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ క్రీడలలో పాల్గొని శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మండల విద్యాధికారి ప్రకాష్‌బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ అమూల్య, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సైనికలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్లగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్‌ను గురువారం ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కన్నూరి సారయ్య, అక్కల రాజయ్య, భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్‌కుమార్, యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, మండలం అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్, గౌరవ అధక్షులు మచ్చ సారయ్య. అంబాల సారయ్య, బోయిని క్రిష్టయ్య సంయుక్త కార్యదర్శి అక్కల భద్రయ్య, టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, నాయకులు ఇల్లందుల మూగయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బపల్లిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూరు శివారు దుబ్బపల్లి గ్రామంలో గురువారం బిజెపి మండల అధ్యక్షుడు నవీన్‌రావు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థల అభివద్ధిలో పాటు పేదలు, అణగారిన వర్గాల, సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతరత్న అవార్డు అవార్డు ఇవ్వలేకపోవడం దురదష్టకరం అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక భారతరత్న అవార్డు ఇచ్చిందని గుర్తు చేశారు. పార్లమెంటులో బీజేపీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుగ్గశెట్టి పున్నంచందర్, బూత్ అధ్యక్షులు గాజుల జశ్వంత్, వంశీ, నరేందర్, రాజశేఖర్, రేగళ్ల సిద్దు గ్రామస్తులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, చిట్యాల మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి,డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ చల్లా కిషన్‌రెడ్డి, పిఆర్‌టియు తెలంగాణ జిల్లా బాధ్యులు వంగపల్లి శంకర్, మహదేవపూర్ మండల బాధ్యులు ఎల్కటి శరత్, అన్వర్, క్రిష్ణవేణి, కల్పన, హేమలత, మంజుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు భగత్‌సింగ్‌కాలనీ రెండో ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు భగత్ సింగ్ కాలనీ రెండో ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ సత్యనారాయణరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాతరాజు సతీష్‌నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తిరుపతి, రవి, సింహాద్రి, రమేష్, యాకుబ్ పాల్గొన్నారు.



సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

ఆర్టీఐ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

యునైటెడ్ ఫోరమ్ పర్ (ఆర్టీఐ) సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని మహదేవపూర్ మండల పరిషత్ సూపరింటిండెంట్ శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం ఎపిడిఓ కార్యాలయ ఆవరణలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సూపరింటిండెంట్ మాట్లాడుతూ అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్‌యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మహదేవపూర్ మండల కన్వీనర్ దొడ్ల అశోక్, జిల్లా కమిటీ సభ్యుడు ముక్కెర వెంకటస్వామి, మండల సభ్యులు గూగొల శ్రీనివాస్, అయుబొద్దిన్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ చేస్తున్న వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-టేకుమట్ల

రామకష్టాపూర్(వి) గ్రామానికి చెందిన చెక్క కుమార్, పిట్టల రాజేష్ అనే ఇద్దరు యువకులు చలివాగులో అక్రమంగా ఇసుక లోడ్ చేసి తరలించేందుకు ప్రయత్నిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు టేకుమట్ల ఎస్ఐ సిబ్బందితో కలిసి వారిని పట్టుకుని అదుపులోకి తీసుకుని ఇసుక లోడింగ్ ట్రాక్టర్స్ ట్రాలీలు ఒక ట్రాక్టర్ ఇంజన్, ఇసుకను లోడ్ చేయుటకు వాడు బకెట్ వంటి పరికరాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని టేకుమట్ల ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

7

నవతెలంగాణ

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

శుక్రవారం జనవరి 24, 2025

www.navatelangana.com

సీపీఐ(ఎం) నాల్గో రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) నాల్గో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ దావూద్, మండల కార్యదర్శి చిటమట రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పేద మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక బారాలు మోపుతూ నడ్డి విరుస్తుందన్నారు.ఈ లౌకికదేశంలో ఏండ్లుగా మతాల మధ్య తేడా లేకుండా జీవిస్తున్న ప్రజల మధ్యన మతోన్మాద చిచ్చు పెడుతుందన్నారు. రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. ఈ నెల 25నుండి 28 వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.మహాసభలకు అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్. పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు. బందాకరత్. విజయ రాఘవన్ తెలిఆపరు. వాల్ పోస్టర్ ఆవిష్కరణలో మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, బాలోజు రమేష్, ఎండీ అంకుషావలి, వసంత, నాగయ్య, నాయిని కృష్ణ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



భూమిలేని పేదలందరిని గ్రామసభలలోనే అర్హులుగా ప్రకటించాలి

జాబ్ కార్డు, 20 రోజుల పని దినాల నిబంధనలను తొలగించాలి

సీపీఐ (ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు

నవతెలంగాణ-వెంకటాపురం

భూమిలేని నిరుపేదలందరినీ అర్హులుగా ప్రజాపాలన గ్రామసభలలోని ప్రకటించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బీసీమరిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలపై అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇంటి సర్వే అధికారులు అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై అర్హులైన వారిని సెలెక్ట్ చేయకుండా వారికి నచ్చిన వారి పేర్లను గ్రామసభలో ప్రకటించటంతో సీపీఐ(ఎం) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ భరోసా లబ్ధిదారులకు కచ్చితంగా ఉపాధి హామీ జాబ్ కార్డు 20రోజులు పని దినాలు ఉండాలనే నిబంధనలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం 2023-24 సంవత్సరాలలో ఉపాధి పనిని చేసిన వారి పేర్లను ఇందిరమ్మ భరోసా లబ్ధిదారుల కింద ప్రకటిస్తే మండలంలోని మిగతా పేదల పరిస్థితి ఏమిటి అంటూ అధికారులను ప్రశ్నించారు.గ్రామసభలలో 20నుండి 30 మందిని మాత్రమే లబ్ధిదారులను ప్రకటించే చర్యలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, పిఏసిఎస్ మండల ఉపాధ్యక్షుడు చిట్టెం ఆదినారాయణ మండల నాయకులు సాధనపల్లిదేవి, సుహాసిని, కట్ల మహేశ్వరరావు గుండమల్లాసాగర్ పాల్గొన్నారు.



జాబితాలో పేర్లు ఎందుకు లేవు

గ్రామ సభల్లో అధికారులకు ప్రశ్నలు

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో చెదురు ముదురు గొడవలు మినహా మూడవరోజు ప్రశాంతంగా జరిగాయి. గురువారం కాటాపూర్, బంధాల, గంగారం, బయక్క పేట, వెంగలాపూర్ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారి కోసం చేపట్టిన సర్వేతో అర్హుల గుర్తింపులో అక్కడక్కడ నిరసనలు వ్యక్తమయ్యాయి. కాటాపూర్లో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో జాబితాలో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లబ్ధిదారుల పేర్లు ఎందుకు లేవని అధికారులను ప్రజలు నిలదీశారు. స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి భాగ్యరాణి, సీనియర్ అసిస్టెంట్ నాగిరెడ్డి, రెవిన్యూ పంచాయతీరాజ్ రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రసాభాసాగా గ్రామసభ

ఆత్మీయ భరోసాపై నిలదీసిన గ్రామ ప్రజలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రాలో గురువారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా గ్రామ సభ రసాభాసాగా మారింది. పసర గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు . ఈ సభకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో జోహార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో జవహర్‌రెడ్డి వివిధ పథకాలకు సంబంధించిన లిస్టులు చదువుతుండగా ప్రజలు అడ్డుకున్నారు. ప్రజా పాలనలో గ్రామసభ తుది నిర్ణయం అని అన్నారు. ఆత్మీయ భరోసా పేరుతో 2000మంది ఉపాధి హామీ పని చేస్తే కేవలం 115మందికి మాత్రమే ఎలా ఇస్తారని నిలదీశారు. ఇందులో ఇద్దరు చనిపోయిన వారికి రావడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వంద రోజులు పని చేసిన వారికి కూడా ఆత్మీయ భరోసా రాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో సభ వేదికపైకి దూసుకు వెళ్లి మహిళలు ప్రభుత్వ పాలనపై శాపనార్థాలు పెట్టారు. కష్టపడ్డ వారికి ఆత్మీయ భరోసా అందడం లేదని కొంతమంది దళారుల చేతుల్లోకి ఆత్మీయ భరోసా వెళుతుందని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భూమి ఉన్నవారు లేనివారు అని విభజన చేసి ఏ ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం పట్ల ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రభుత్వం రైతు భరోసా పేరుతో పెట్టిన పథకాన్ని ఎకరాకు 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. కానీ సాగులో ఉన్న పట్టాలు రాని వారి పరిస్థితి ఏంటని పలువురు రైతులు ప్రశ్నించారు. పసర నాగారం శివారులో 109 సర్వే నెంబర్ లో ఉన్న 10 ఎకరాల భూమి సాగులో లేదని నిరుపేదలు అందులో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారని అందుకోసం రైతు భరోసా రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పక్కనే



సాగులో ఉన్న 30 ఎకరాల భూమి సన్న చిన్న కారు రైతులు సాగులో ఉన్న పుల్యాల వసంత పేరుతో అక్రమ పట్టా పొందారని వారి రైతు భరోసా వెంటనే రద్దుచేసి రైతులకు భూమిపై హక్కు కల్పించాలని రైతులు గ్రామసభలో ఆందోళన చేశారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని రైతు భరోసా రద్దు చేస్తామని తీర్మానం గ్రామ సభలో చేశారు. ప్రభుత్వ ప్రజా పాలన గ్రామసభ నిర్వహణకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన ప్రజలు తమకు రావాల్సిన వాటికోసం నిలదీయడం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సజన్ కుమార్. సిఐ రవీందర్ ఎస్సై కమలాకర్ వ్యవసాయ శాఖ అధికారి దాదా సింగ్, పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, ఎంపీ ఓ పూనం శరత్ ఆర్ ఐ రాజేందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పథకాలు గ్రామ సభల ద్వారా పారదర్శకంగా నిర్వహించాలి : సీపీఐ(ఎం)

అధికారులు ప్రభుత్వ పథకాలను గ్రామసభల ద్వారా పారదర్శకంగా అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్ డిమాండ్ చేశారు. లేనట్లయితే తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేరేవరకు ఉద్యమిస్తామన్నారు.

గ్రామసభకు అధికారుల ఆలస్యంపై మండిపడిన ప్రజలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని రామన్నగూడెంలో గురువారం నిర్వహించిన గ్రామసభ రసాభాసాగా మారింది. ఉదయం 9గంటలకు మొదలు కావాల్సిన గ్రామసభ 11అయిన అధికారులు రాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ఆలస్యంగా అధికారులు రావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలను లబ్ధి కోసం ఏర్పాటు చేసి గ్రామ సభలు అర్థం లేకుండా పోతున్నాయి. ఏ గ్రామంలో చూసిన ఆందోళనలు, నిలదీతలే కనిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్‌కార్డులపై ఎక్కువగా గ్రామసభల్లో ఆందోళనలు మొదలయ్యాయి. రామన్నగూడెంలో ఏఈ రాజమౌళిని గ్రామసభలో ప్రజలు ప్రశ్నించారు. సర్వే చేసిన పేర్లను ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. రానివారి



పేర్లు, వచ్చిన వారి పేర్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రొయ్యూర్, ముల్లకట్ట గ్రామాల్లో కూడా గ్రామ సభలు జరిగాయి. అక్కడ కూడా గ్రామస్తులు వారి పేర్లు బయట పెట్టాలని ప్రశ్నించగా అధికారులు పేర్లను వినిపించారు. అర్హుల పేర్లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కన్వర్షన్

సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కన్వర్షన్ చేయాలని సిఐటియు జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్ తెలిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి విద్యుత్ సర్కిల్ ఆఫీస్ వద్ద ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షలు సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూల మాలలు వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుదారి రమేష్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కన్వర్షన్ ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ఉండాలని ఏపీఎస్ ఈ బీ రూల్స్ తో కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. కన్వర్షన్ చేయడం వలన సమస్త పై ఎలాంటి ఆర్థిక భారం పడదని తెలిపారు. ప్రధాన సంఘాలు మద్దతుతో పాటు విద్యుత్ ఉద్యోగుల బీసీ సంఘం సర్కిల్ కమిటీ నాయకులు ఐఎన్టియుసి 327 జిల్లా ప్రెసిడెంట్ కట్ల సదయ్య మద్దతు తెలిపారు. 18ఏండ్లుగా డిపార్మెంటును నమ్ముకొని వర్క్ చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కన్వర్షన్ చేయాలని కట్ల సదయ్య అన్నారు. టి ఆర్ వి కె ఎస్ జిల్లా నాయకులు రాధాకష్ణ మద్దతు తెలిపారు. రాధాకష్ణ మాట్లాడుతూ కన్వర్షన్ అయ్యేంతవరకు టి ఆర్ వి కే ఎస్ సంఘం తరఫున పూర్తి సహకారం మద్దతు ఉంటుందని తెలిపారు.టి ఆర్ వి కే సంఘం నుండి దేవేందర్ రెడ్డి శంకర్, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్‌లో ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకుడు మహేష్ అన్న నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యుడు ఈదునూరి యాకయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజేష్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ,పుల్ల సతీష్, శిలపాక హరీష్, రాజబాబు, నల్లగొండ సారయ్యరేణిగుంట రవి,పసుల కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రాణులకు ప్రమాదాలు కలిగిస్తే చర్యలు

పస్రా ఎస్సై కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పంట పొలాలల్లో, అడవుల్లో కరెంట్ తీగలు అమర్చి మనుషులకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పసర ఎస్ఐ ఏ కమలాకర్ హెచ్చరించారు. గురువారం పసర పోలీస్ స్టేషన్ పరిధిలో బుస్సాపూర్, దుంపెల్లిగూడెం గ్రామంలో పంట పొలాల్లో విద్యుత్ వైర్లు అమర్చి అడవిప్రాణులు మనుషుల ప్రాణాలు పోతున్న సందర్భంగా అవగాహన ససమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్ ఐ కమలాకర్ మాట్లాడుతూ కొందరు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరి కొంతమంది వన్యప్రాణులను వేటాడుట కోసం కరెంట్ తీగలు, ఉచ్చులు అమరుస్తున్నారని, వీటి వల్ల మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంద న్నారు. గతంలో పసర పరిధిలో ఇలాంటి ఘటనలు జరిగిన దృష్ట్యా రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని అన్నారు. పంట ల రక్షణ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎవరైన కరెంటు వైర్లు, ఉచ్చులు పెడితే పోలీసులకు సమాచారం అందించాలని, వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని అన్నారు.

వాజేడు : అడవి జంతువులను వేటాడే ఉద్దేశంతో అటవీ ప్రాంతంలో కాని, పంట చేన్లను కాపాడుకొనే ఉద్దేశంతో గాని ఎవరైనా కరెంటు తీగలను అమర్చితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలను తీసు కుంటామని పేరూరు ఎస్సై జి కృష్ణప్రసాద్ ప్రకటనలో తెలిపారు. గురువారం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భువనపల్లి గ్రామంలో గ్రామస్తులతో మాట్లాడి వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

వరంగల్

బీసీ బహుజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాజు నియామకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నగరంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన బేతి రాజు నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ గురువారం బేతి రాజుకు నియామక ఉత్తర్వులు అందించారు.

ఉద్యమ కారులకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించాలి

- ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమాలతో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ఆదుకుని తగిన ప్రోత్సాహం కల్పించాలని దౌలత్‌నగర్ గ్రామంలో గ్రామ సభలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి మండల ఉద్యమకారులు ప్రధాన కార్యదర్శి ఎండీ.గఫార్, కత్తుల శ్రీనివాస్, వడ్డే నాగరాజు, అబ్రపూరి రాంబాబు, పోలోజు రాజు, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సాక్షిగా.. వేదికపై గ్రామపార్టీ అధ్యక్షుడు..!

నవతెలంగాణ-సంగెం.



మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ వేదిక పైన కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ వెంకన్న కూర్చోవడం చర్చనీయాంశమైంది. వేదిక మీద తహసీల్దార్ రాజ్ కుమార్, ఎస్సై నరేష్, పంచాయతీ కార్యదర్శి మమత, ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు కూర్చోవడం ఏమిటని ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమమా? లేక పార్టీ సమావేశమా? అధికారులకే తెలియాలి. ఈవిధంగా పార్టీ నాయకులు కూర్చోవడం దేనికి సంకేతమని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ చర్చించుకున్నారు.

యాసింగి పంటలకు సమృద్ధిగా నీరు

- మాజీ ఎంపీటీసీ మునీంధర్

నవతెలంగాణ-నల్లబెల్లి



యాసంగి వరి పంటలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సమృద్ధిగా నీరు అందిస్తున్నామని మాజీ ఎంపీటీసీ జిల్లా మునీంధర్ అన్నారు. మండలంలోని మేడపల్లి, మామిండ్ల చెరువులకు దేవాదుల పైప్ లైన్ ద్వారా సుమారు వెయ్యి ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని రైతులు కోరగా వెంటనే అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో గురువారం అధికారులు పనులు ప్రారంభించి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. నీరు అందివ్వడంతో ఆయకట్టు రైతులు సంతోషంతో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మెగా కంపెనీ ఇంజనీర్లు ఆదినారాయణ, అనిల్, శివకుమార్, డీఈ, ఏఈ లు, మాజీ ఎంపీటీసీ అంజలి మోహన్, మేడపల్లి, రాంపూర్, నారక్క పేట, గుండ్ల పహాడ్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్లులో గురువారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా ఇమ్మడి అశోక్, ఉపాధ్యక్షులుగా మాసాని ప్రవీణ్, సెక్రెటరిగా మాసాని కుమారస్వామి, జాయింట్ సెక్రెటరిగా మాసాని సునీల్, కోశాధికారిగా మాసాని రమేష్, గేమ్స్ సెక్రటరిగా మహంకాళి శ్రీనివాస్, ఒసిపాక డానియల్, ఆర్గనైజర్‌గా ఎరోల్ల ప్రవీణ్, సలహాదారులుగా మాసాని సుధాకర్, రవీందర్, గిరిబాబు, మాసాని పురుషోత్తం, అరిగెల రామకృష్ణ, గౌరారపు రాజు, మాసాని సురేష్, మాసాని కమలహాసన్‌లు ఎన్నికయ్యారు.

దేవేందర్‌రావుకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు అత్త గుండారపు అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామంలోని దేవేందర్ రావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవేందర్‌రావుకు పీఏసీఎస్ ఛైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్లులో కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు అత్త గుండారపు అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం పర్వత గిరి సొసైటీ ఛైర్మెన్ ఎం.మనోజ్‌కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నర్సింగం, ఉపసర్పంచ్‌లు పెండ్లి రమేష్, గుండారపు సతీష్ రావు, చౌటపల్లి సొసైటీ మాజీ ఛైర్మెన్ గంధం బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, గడ్డం శేఖరయ్య, కానుగంటి మల్లికార్జున్, కృష్ణ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్లు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని రావూరులో గురువారం ప్రభుత్వం ద్వారా అందజేసిన కంఠమహేశ్వర కాట మయ్య కిట్లను ఆబ్కారి శాఖ అధికారులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు దొమ్మటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బండి సతీష్, ప్రధాన కార్యదర్శి చీకటి సాయిలు, కార్యవర్గ సభ్యులు జనగాం వెంకటేశ్వర్లు, చీకటి శ్రీధర్, బండి బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పహారాలో గ్రామ సభలెందుకు..?

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి

నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం నిర్వహిస్తున్న గ్రామసభలలో పోలీసుల పహారా ఎందుకని లబ్ధిదారులకు స్వేచ్ఛ లేకుండా అర్హులైన లబ్ధిదారులు అడగలేని స్థితిలో పోలీసులు పహారా మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టుకోవడం జరిగిందని, అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎన్నుకుంటామని చెపుతూ పోలీసుల పహారాలో గ్రామ సభలు జరుగుతున్నాయన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆత్మీయ భరోసా భూమిలేని పేదలందరికీ ఇవ్వాలి..

సీపీఐ(ఎం) డిమాండ్..

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో ప్రభుత్వ పథకాలపై నిరసన వ్యక్తం చేస్తూ స్పెషల్ ఆఫీసర్‌కి సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాలల వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలందరికి చెందాలని అన్నారు. అప్పుడే ప్రభుత్వంపై ప్రజల ఆదరాభిమానాలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావటి నరసయ్య, పేశెట్టి ఉప్పలయ్య, మల్లెపాక యాకయ్య, ఎస్‌కే.అమీర్, శేషబోయిన కుమార్, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

25న సీపీఐ శతాబ్ది ఉత్సవ సభకు చలో మానుకోట

- నల్లు సుధాకర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

నవతెలంగాణ- కురవి



శ్రమజీవుల పార్టీగా ఎన్నో సమరశీల ఉద్యమాలు కొనసాగించిన వందేళ్ల సీపీఐ శతాబ్ది ఉత్సవ సభకు మానుకోటకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కురవి మండల శివారు సీపీఐకాలనీలో సీపీఐ శతాబ్ది ఉత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. నాటి స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పోరాటం నిర్వహించి, పార్టీలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తుతూ అణగారిన వర్గాలకు అనేక హక్కులు సాధించి, రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న వందేళ్ల సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం, మానుకోట తొలి శాసనసభ్యులు తీగల సత్యనారాయణరావు విగ్రహావిష్కరణకు మహబూబాబాద్ డోర్నకల్ ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని హాజరవుతున్నందున ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నే వెంకన్న, మల్లమ్మ నాగమణి, వెంకటమ్మ వెంకన్న, సరస్వతి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

దివాలా పేరుతో బ్యాంకులకు టోకరా..!



- లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు అరికట్టాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ

బిజెపి కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ బడా బాబులకు రూ.16 లక్షల 11 వేల కోట్లను మాఫీ చేసి వారిని మరింత ధనవంతులను చేసిందని సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. గురువారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ సమావేశం గ్రామ నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్లు బ్యాంకుల్లో అప్పులు తీసుకొని వ్యాపారాలు నడిపి దివాల తీశారని పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ వారు తీసుకున్న రుణాలను మాఫీ చేసి పేదలపై భారాలు మోపి పేదలను మరింత దరిద్రంలోకి నెట్టివేశారని వీరయ్య విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్ర పన్నుతున్నా ఎంపీలు, మంత్రులు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ కులాల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ఎంపికలో జరుగుతున్న అరికట్టి పార్టీలకతీతంగా పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలను సమీకరించి దశల వారి ఆందోళనలు చేస్తామన్నారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్, గ్రామ నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ఇమామ్ సాబ్, బయ్య సురేష్, యామిని నారాయణ, వడ్లకొండ ఉప్పలయ్య, భయ్యా ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-గూడూరు



పథకాలు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ అన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలో సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శలు చేశారు. గూడూరు మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన సమావేశంలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారుల వద్ద సరైన సమాధానం లేదని ప్రభుత్వ తీరు సరికాదన్నారు. ఈసమావేశంలో టౌన్ అధ్యక్షులు చిదురు వెంకన్న, నాయకులు బోడ ఎల్లయ్య, రహీంపాషా, కిషన్ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థికసాయం అందించారు. డివిజన్‌లోని నర్సింహులపేట గ్రామానికి చెందిన లింగన్న యాదవ్ అనే వ్యక్తి రెండు కిడ్నీలు ఫేయిలై చనిపోవడంతో అతని యొక్క చిన్న పిల్లలకు తొర్రూర్‌లోని ఏకశిలా జూనియర్ కళాశాలలో లింగన్నయాదవ్‌తో చదువుకున్న స్నేహితులు అతని కుటుంబానికి రూ.పదివేల 10,000 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో స్నేహితులు సలీం, కుమార్, శోభన్, యువరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న

నవతెలంగాణ-మరిపెడ



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ఖచ్చితంగా ఉపాధి జాబ్ కార్డు 20 రోజుల పని దినాలు ఉండాలని నిబంధనలను తొలగించి భూమిలేని నిరుపేదలందరికీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మరిపెడ మండలం తాళ్ల ఉకల్ గ్రామంలో జరిగిన గ్రామ సభలలో సంఘం ఆధ్వర్యంలో నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల నాయకులు గంధసిరి నగేష్, కొడగంటి సతీష్, కొత్త సైదులు, లబ్ధిదారులు మలికంటి వెంకన్న, డాక్టర్ లింగన్న, బాణాల ఎల్లయ్య, బాణాల లింగేష్, ఆకుల కిష్టయ్య, శ్రీరాముల రామన్న, వెంకటమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల అర్హులైన లబ్ధిదారులందరికీ అందించనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం మరిపెడ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. తహశీల్దార్ సైదులు బృందం గుర్రప్పతండా, లచ్చాతండా, ఎంపీడీవో పి.విజయ బృందం తాళ్లఊకల్, పాంబండతండా, డిప్యూటీ తహసీల్దార్ ఆర్.సుచిత్ర, ఈఏ నరేంద్రబాబు బృందం మూలమర్రితండా, అజ్మీరతండా, ఎంపీవో ధరావత్ సోమ్లానాయక్ బృందం తండాధర్మారం, బాల్ని ధర్మారం, ఏవో వీరాసింగ్ బృందం చిల్లంచర్ల, వెంకట్యాతండా, ఏఈ బాల రాజ్ కుమార్ సోమ్లాతండా, బోట్యాతండా, పీఆర్ ఏఈ అజయ్ కుమార్, సుగుణాకర బృందం భూక్యతండా, లూనావతండా గ్రామ పంచాయితీల్లో గురువారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు..



కళా వేదిక పైకప్పు బహుకరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌కు కళావేదికకు ఎన్ఆర్ఐ బొడ్ల సత్యనారాయణ శారద దంపతులు పైకప్పు బహుకరించారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్‌కు ప్రముఖ ఎన్ఆర్ఐ బొడ్ల సత్యనారాయణ-శారద దంపతులు వారి తల్లిదండ్రులు బొడ్ల రంగనాయకులు, శాంతలక్ష్మిల జ్ఞాపకార్థం రు.3.50 లక్షల విలువ గల కళావేదిక పైకప్పును ఇనుప ఫ్రేమ్ రేకులతో బహుకరించారు. ఈ సందర్భంగా వారి తరపున ఈబీవీ రమణ గుప్తా రిబ్బన్ కత్తిరించి ప్రారంభం చేసి పాఠశాలకు అంకితం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రాజు, బాలవికాస కాజీపేట ప్రతినిధి తిరుపతి, ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య, చందర్, శ్రీనివాస్, కుమారస్వామి, మధు, మదన్‌మోహన్, యాదగిరి, శ్రీనివాసులు, భద్రాసింగ్, శ్రీవిద్య, నాగయ్య, నిజామియా, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్

నవతెలంగాణ-తొర్రూరు

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ అధికారి చింతల అన్వేష్, పర్యవేక్షకుడు బానోతు దేవీలాల్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమాలపై గురువారం పట్టణంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.రోడ్డు భద్రత నియమాలు, పాటించవలసిన జాగ్రత్తలపై నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బరిగెల నారాయణ, ప్రతినిధులు బాలాజీ, నరేష్, భిక్షపతి, ప్రవీణ్, మహేష్, పవన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాల సభా వేదిక పైకప్పు ప్రారంభోత్సవం

నవతెలంగాణ-కురవి



జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కురవి సభా వేదిక ప్రారంభోత్సవం ప్రధానోపాధ్యాయులు ఎండీ.వహిద్ అధ్యక్షతన గురువారం బొడ్ల రంగనాయకులు-శాంతాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బొడ్ల సత్యనారాయణ- శారద దంపతులు, వీబీవీ రమణ గుప్తా-సంధ్య దంపతులు. సభా వేదిక పైకప్పు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బాలవికాస ప్రతినిధి తిరుపతి, జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు, ఎం శ్రీధర్, దైద వెంకటేశ్వర్లు, బి.వెంకన్న, పి.లక్ష్మయ్య, వి.శ్యామలాదేవి, వెంపటి విజయరాజు, సిహెచ్ నరసింహచారి, బి.మల్లికార్జున్, బండి రవీందర్, యాకమ్మ, ప్రేమ్‌సాగర్ బి.బాలాజీ, ప్రేమలత, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల నాణ్యతపై అవగాహన

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని కొత్తపేట గ్రామంలో గురువారం భూగర్భ జలాల నాణ్యత పై జిల్లా భూగర్భ జలశాఖ అధికారి వేముల సురేష్ అధ్యక్షతన నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌లో భాగంగా షేర్ సేవా సంస్థ అధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జలశాఖ అధికారి వేముల సురేష్ నీటి నాణ్యత పై వివరించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ జియో ఫిసిస్ట్ శ్రీనివాస్, అసిస్టెంట్ హైడ్రో జియాలజీస్ట్ స్నేహ, షేర్ సేవా సంస్థ ప్రతినిధి వసుంధర తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కావడానికి పారదర్శకంగా మార్గం చూపండి

ఐవోబీ బ్యాంక్ మేనేజర్ కలిసిన అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో 1637 మంది రైతులు బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారు. అందులో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు దశలలో కలిపి మొత్తం 766 మందికి రుణమాఫీ చేపట్టింది, మిగితా రుణమాఫీ కానీ రైతులకు ఏవిధంగా ప్రయత్నం చేస్తే రుణమాఫీ జరుగుతుందో తెలియపరచాలని ఇనుగుర్తి ఐవోబీ బ్యాంక్ మేనేజర్ రమేష్‌ను ఇనుగుర్తి మండల అఖిల పక్ష నాయకులు కలిసి ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గజ్జి రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు బేతమళ్ల చంద్రయ్య, సీపీఐ(ఎం) నాయకులు కావటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శులు గండు నాగన్న, వల్లంల మురళి, చెట్టబోయిన యాకన్న, పప్పుల వెంకన్న, కొలిపాక నారాయణ, గుజ్జునూరి ఎల్లయ్య, గంజి సంతోష్, వేములపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు భిక్షం అనారోగ్యంతో మృతి

కన్నీరు పెట్టుకున్న మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన దామ్మటి భిక్షం అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. బీఆర్ఎస్ నాయకులు వారి యొక్క పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాడు. భిక్షం టిఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు గ్రామంలో అనేకమంది ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామంలో పార్టీని వ్యవస్థాపించిన రోజులను గుర్తుకు చేసుకొని మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి కన్నీటి పర్యంతమయ్యారు. ఈకార్యక్రమంలో ఇనుగుర్తి బీఆర్ఎస్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య పీఏసీఎస్ ఛైర్మన్ ధీకొండ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, నాయకులు మాజీ ఎంపీటీసీ పింగిలి రజితశ్రీనివాస్, గండు నాగన్న, గుజ్జునూరి వెంకన్న, పప్పుల వెంకన్న, తూటి సోమయ్య, గుండెబోయిన కుమారస్వామి, తాటికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భిక్షం పార్థివదేహానికి నివాళి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని అయ్యగారిపెల్లి గ్రామానికి చెందిన దొమ్మటి భిక్షం అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జాతీయ వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కన్న వెంకటనారాయణ భిక్షం స్వగహానికి వెళ్లి వారి యొక్క పార్థివదేహానికి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. భిక్షం కుటుంబానికి అధైర్య పడవద్దని మనోధైర్యాన్ని అందిస్తూ పరామర్శించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవంగర:

మనస్తాపంతో ఒకరు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలో బుధవారం జరిగింది. ఏఎస్సై విజయ రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన గుంటల సోంమల్లు (46) తన భార్య సోమ లక్ష్మి తో కలిసి వారికున్న కొద్దిపాటి పొలం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా భార్య భర్తల మధ్య కుటుంబ సమస్యలపై తరచుగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపానికి గురైన సోంమల్లు బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంట్లోనే ఇనుపరాడ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఆస్పత్రికి తరలించారు. తల్లి సోమక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణం, రేషన్ కార్డుల జారీ తదితర సంక్షేమ పథకాల అమలుకు గ్రామసభలకే సర్వాధికారాలు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ అమలు కావడం లేదని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఆరోపించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధి ఉంటే గ్రామసభలలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి యుద్ధ ప్రాతిపదికన అమలుకు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య, శ్రీరాం పుల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

నవతెలంగాణ-బయ్యారం:

భూమి లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మండా రాజన్న అన్నారు. గురువారం ఆ సంఘం మండల కమిటీ సమావేశం బల్లెం ఆనందరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పారదర్శకంగా జరగాలని, నిరుపేదలకు అన్యాయం జరిగితే తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో అంగిరేకుల నాగేశ్వర్‌రావు, జుజ్జూరు శ్రీను, సిలార్, కడారి విజయ, కిన్నెర అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలమంద పై కుక్కల దాడి

ఎనిమిది గొర్రెలు మృతి

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీకి చెందిన నాసర్ల వీరన్న గొర్ల దొడ్డిలోని గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి సుమారుగా 20 గొర్రెలను కొరికి చంపిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. ఈసంఘటనలో 8 గొర్రెలను తీవ్రంగా గాయపరిచాయి. కుక్కల దాడి వల్ల ఆ కుటుంబానికి రూ.2 లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందిన బాధిత వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

ఈనెల 25న జాబ్‌మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా ఉపాధి కార్యాలయం మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఆదర్శ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహబూబాబాద్ మారుతి సుజుకి నెక్సా వరంగల్ నందు గల సేల్స్ ఎగ్జిక్యూటివ్, రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత కల్గిన నిరుద్యోగ పురుష అభ్యర్థులకు ఈనెల 25వ తేదీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం :9133382193, 9133398806 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చని తెలిపారు.

దివ్యాంగుల అభ్యున్నతికి కృషి

సీడీపీవో కమలాదేవి

నవతెలంగాణ-తొర్రూరు

దివ్యాంగుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సీడీపీవో కమలాదేవి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపికపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో వివక్షకు గురవుతున్న దివ్యాంగులు, వయోవృద్ధులను ఆదరించాలన్నారు. ఉపకరణాల సాయంతో వయోవృద్ధులు, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు శ్రీదేవి, మల్లీశ్వరి, సునీత, నాగమణి, శోభ, విజయ, సిబ్బంది వెంకన్న, భిక్షపతి అంగన్‌వాడీటీచర్లు, హెల్పర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ కొంక అశోక్

నవతెలంగాణ-దామెర



గొల్ల కురుమలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. గురువారము దామెర మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చట్టం ముందు ఎవరైనా సమానులేనని అన్నారు. మీకు ఏమైనా ఇబ్బందులు కలుగుతే పోలీస్ అధికారుల దష్టికి సమస్యలను తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గొల్ల కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఉద్యోగ రంగాలలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారిని డాక్టర్ దీపిక, గొర్రెల మేకల సంఘం అధ్యక్షుడు మిరియాల రవి, కార్యదర్శి గాజ రవి, ఐలయ్య, సానబోయిన చంద్రయ్య, రాజు, లక్ష్మయ్య, పెంట రవి, బిక్షపతి, సారంగం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 8వ డివిజన్ గుడిబండల్ వద్ద స్మార్ట్ సిటీ కింద 1 కోటి రూపాయలతో గుండి బండల్ నుండి టైలర్ స్ట్రీట్ వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తక్కలపల్లి మనోహర్, నాయకులు బిన్నీ లక్ష్మన్, పుప్పల ప్రభాకర్, వీరగంటి రవీందర్, పులి రాజు, నలుబోల సతీష్, బంక సరళ, మహమ్మద్ జాఫర్, మన్నన్, సంసాని వంశీ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ కార్పొరేషన్ పరదిలోని ఎల్లాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ ఫీడర్ వినియోగదారులకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీ అశోక్ తెలిపారు.జాతీయ రహదారి పనుల కారణం గా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుంది. కావున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీఇ అశోక్ తెలిపారు.

మాదిగ మహా జనుల వేదిక ఏర్పాటు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట పట్టణంలోమాదిగ మహా జనుల వేదికను గురువారం ఏర్పాటు చేసి నట్లు గబ్బేట శ్రీనివాస్ మాదిగ తెలిపారు. మండలంలోని మాదిగల అందరూ ఏకం చేస్తూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి మద్దతుకు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అమలు అయ్యే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది అని నిర్ణయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, కుమ్మరి కోటి లింగం, బస్కే కృష్ణ, కట్యూరి రవికుమార్, మేకల రవి, బొల్లె వెంకట, బరిగెల వినయ్, మాచర్ల ప్రభాకర్, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సంక్షేమ పథకాలా..?

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తల సంక్షేమ పథకాలా అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంటా శ్యాంసుందర్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం గడిచినప్పటికి ఇప్పటి వరకు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో మండలంలోని 14194 దరఖాస్తులు తీసుకున్నారని, ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం ప్రజాపాలనతో సర్వేలు. గ్రామసభలు పెట్టి ప్రజల వద్దని దరఖాస్తులు తీసుకోవడమే తప్ప ప్రజలకు సంక్షేమ పథకాలలో లబ్ది చేకూర్చిన దాఖలాలు లేవని కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలలో పేర్లు నమోదు చేస్తూ వారికి మాత్రమే అందేలా చేస్తున్నారని చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు వ్యతిరేకత వస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపడం కోసమే ప్రజలను అయోమయంలోకి గురి చేస్తున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అరికిల్ల ప్రసాద్. డైనయల్లి సుమన్ కొమ్ముల శివ గా జ రాజేందర్ అరికెట్ దేవయ్య సీమన్, కరజాబాబు రమేష్ రాజ్మహ్మద్ వెంకట్, ఆదిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర కీలకం





ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజారామ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర కీలకమైందని ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొఫెసర్ కంకటి రాజారాం అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని నేతాజీ శిశుమందిరిలో నేతాజీ జయంతి ఉత్సవాలను వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ వి జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారాం మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల కషి,క్రమశిక్షణతో అన్ని నైపుణ్యాలను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం ఈ పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన దాడి ప్రశాంత్, గడ్డం వంశీకష్ణ, గడ్డం మధుమితలను సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శివకుమార్,ఉపాధ్యాయునీరాలు శ్రీవాణి, సంగీత, పావని, మమత, రజిత,దివ్య,రలిత, సౌమ్య, స్వప్న, సౌమిక, సుదిస్మాదేవిలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో హసన్ పర్తిలో నిర్వహించిన ర్యాలీ ఆకట్టకుంది.


శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రజని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి బలమైన ఉద్యమానికి నాయకత్వం వహించిన మోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబోస్ 128వ జయంతి



ఐనవోలు : ఒంటిమామిడిపల్లి జడ్పీహెచ్ఎస్ లో గురువారం సుభాష్ చంద్రబోస్ 128 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని స్మరించుకొని పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో లబ్ధిదారుల ఇబ్బందులు





నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన బుషగాని శంకర్రావు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులను 29 డిసెంబర్ 2023 రోజున దరఖాస్తు చేసుకోవడం జరిగిందని దానిని సంబంధిత అధికారులు ఆన్లైన్ చేయకపోవడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే లబ్ధి పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన సైట్ ఓపెన్ కావట్లేదని మళ్లీ సైట్ ఓపెన్ అయినప్పుడు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చేతులెత్తిస్తున్నారని దరఖాస్తు చేసుకున్న వాటిని ఆన్లైన్ చేయకుండా అధికారుల నిర్లక్ష్యంతో ఇలా ఎంతోమంది లబ్ధిదారులు ప్రభుత్వ నుండి వచ్చే లబ్ధి పొందకుండా కార్యాలయాల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ప్రభుత్వం అలాగే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని దరఖాస్తు పెట్టుకున్న ఆన్లైన్ కానివి అలాగే దరఖాస్తులు అవకతవక ఉన్న లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ ఫీడర్ వినియోగదారులకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.హన్మకొండ -కరీంనగర్ జాతీయ రహదారి పనుల కారణంగా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుందని,వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీఇ అశోక్ తెలిపారు.

నేడు 31వ డివిజన్ వార్డు సభ

నవతెలంగాణ-నక్కలగుట్ట

జీడబ్ల్యుఎంసీ పరిధిలోని 31వ డివిజన్‌లో నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు సుభాష్ విగ్రహం వద్ద ప్రజాపాలన వార్డు సభ నిర్వహించడం జరుగుతుందని కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ జాబితాలో పేరు లేని వారికి మరో అవకాశం కల్పిస్తున్నారు. ఈ వార్డు సభలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొంటారని ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేదిత గుడుంబాలను తయారు చేస్తున్న మండలంలోని సూర్యనాయక్ తండాలో గురువారం దాడులు నిర్వహించినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. గుడుంబా స్పెషల్ డ్రైవ్లో భాగంగా వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్, వరంగల్ అర్బన్ స్టేషన్ టీమ్ పరకాల స్టేషన్ టీమ్ సంయుక్తంగా మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో దాడులు నిర్వహించగా 40లీటర్ల గుడుంబా లభ్యం కాగా స్వాధీనం చేసుకొని గుడుంబా తయారికి నిల్వ ఉంచిన 500లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వసం చేసి గ్రామానికి చెందిన గుగులోతు విజయ జర్పుల జ్యోతి, బానోత్ మమతలపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జ్యోతి, పద్మ, శిరిషారెడ్డి, కానిస్టేబుల్స్ లక్ష్మణచారి విజయ్కుమార్ రవీందర్, సురేష్, వెంకన్న, రాజయ్య వరుణ్, శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

